20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
TELUGU DAILY



నేటిధాత్రి TELUGU DAILY
**రిపోర్టర్లు కావలెను**
గత "20 సంవత్సరముల" నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు
"ఆంధ్రప్రదేశ్" లోని అని జిల్లాలకు
"స్టాఫ్ రిపోర్టర్లు" మరియు "మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999



ఆదివారం 21-07-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 94 రూ॥ 6.00






మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# కోచింగ్... చీటింగ్!




## జరిగేదంతా "వేలకోట్లలో" వ్యాపారం





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888


- కోచింగ్ సెంటర్ల చీకటి సంపాదన.
- గోల్ మాల్ గోవిందం!
- "వేలకోట్ల" రాబడికి లెక్కుండదు!
- అకాడమీ లకు హద్దుండదు.
- సెంటర్లలో వెంచర్లకు మించి ఆదాయం.
- పైకి మాత్రం విద్యా వికాసం.
- లక్షల మందికి కోచింగులు.
- వేలాది రూపాయల ఫీజులు.
- చేతికందేవి ఎన్ని కొలువులు?
- అమాయకుల జీవితాలకు కల్పించే ఆశలు.
- విద్యార్థుల బలహీనతలే పెట్టుబడి.
- పదే పదే చెల్లించే ఫీజులు లెక్కకు మించిన రాబడి.

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో గ్రూప్ 2,3 పరీక్షలు వాయిదా పడ్డాయి. నిజానికి ఆగష్టు నెలలో జరగాల్సిన పరీక్షలు. కాని జరగడం లేదు. కారణం అభ్యర్థుల నుంచి వచ్చిన ఒత్తిడి అన్నది అందరూ చెప్పుకునే మాట. కాని దాని వెనుక కోచింగ్ సెంటర్ల మాయా జాలం వుందన్నది అందరూ అంగీకరించాల్సిన అంశం. ఎవరు ఔనన్నా, ఎవరు కాదన్నా కోచింగ్ సెంటర్ల మాఫియా మూలంగానే జరిగిందనేది అందరికీ తెలుసు. కాకపోతే ప్రభుత్వాన్ని బద్‌నాం చేయడానికి ఇంత కాలం వాయిదా కోసం ఉద్యమాలు చేయించారు. దాని వెనుక కూడా కోచింగ్ సెంటర్ల నిర్వాహకల ప్రోద్భలం వుందన్న ఆరోపణలు అనేకం వున్నాయి. ఈ పరీక్షల వాయిదా వల్ల కోచింగ్ సెంటర్లకు మళ్లీ కల వచ్చిందనే చెప్పాలి. కనీసం ఆరు నెలల పాటు ఇక కోచింగ్ సెంటర్లు రాత్రి పగలు అనే తేడా లేకుండా బ్యాచ్‌లు నిర్వహిస్తారు. కోట్ల రూపాయలు సంపాదిస్తారు. కోచింగ్ సెంటర్లు క్లాసులు చెప్పే సమయంలో వీడియోలు తీసి, వాటిని ఆన్‌లైన్ కోచింగ్‌ల పేరుతో ప్యాకేజీలు కూడా అమ్ముకుంటున్నారు. దాంతో అటు యూ ట్యూబ్ నుంచి ఆదాయం. దానికి తోడు ఉచిత ప్రచారం. ఆన్‌లైన్ ప్యాకేజీ కింద ఒక్కో అభ్యర్థి నుంచి వేలాది రూపాయలు వసూలు చేస్తాయి. సెంటర్ల నిర్వహణతో వచ్చే ఆదాయం అదనం. అదే అసలైన సంపాదనకు మార్గం. ఇక చిన్నా, పెద్ద అనే తేడా లేకుండా తెలంగాణ వ్యాప్తంగా మూతబడిన కోచింగ్ సెంటర్లు కూడా తెరుచుకుంటాయి. ప్రభుత్వం కూడా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని చెప్పడంతో ఇక ఐదేళ్లపాటు విరామం లేకుండా సెంటర్లు నిర్వహిస్తుంటారు. ఏటా కొన్ని లక్షల మంది పట్టభద్రులు తమ చదువు పూర్తి చేసుకొని వస్తుంటారు. వారికి రకరకాల విద్యా కోర్సుల కోసం, ఉద్యోగాల కోసం కోచింగ్‌లు ఇస్తుంటారు. గ్రూప్ పరీక్షల వాయిదా వల్ల కనీసం వెయ్యి కోట్ల రూపాయల వ్యాపారం జరగొచ్చున్నది ఒక అంచానా. డిఎస్సీ వాయిదా వేస్తే ఇంకా ఎక్కువ ఆదాయం సమకూరేది. గ్రూప్ పరీక్షలు ఎన్ని లక్షల మంది రాసినా, కోచింగ్ చాలా తక్కువ మంది తీసుకుంటారు. కారణం ఉద్యోగాలు తక్కువగా వుంటాయి. డిఎస్సీ పదకొండు వేల ఉద్యోగాలున్నాయి. దాంతో నిరుద్యోగుల్లో ఆశలు వుంటాయి. కోచింగ్ సెంటర్లలో కొంత తర్ఫీదు తీసుకుంటే పరీక్ష సులువౌతుందన్న భావన వారిలో కలుగుతుంది. అందుకే కొందరు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు కృత్రిమ ఉద్యమం లేపారు. పరీక్షల నిర్వహణతో అంతా చల్లబడింది. గ్రూప్ పరీక్షలు వాయిదా పడడంతో ఆగిపోయింది.




ట్యుటోరియల్స్, కోచింగ్ సెంటర్ల మూలంగా లక్షల్లో వుండే పై చదువులకు అవసరమైన కోర్సుల్లో సీట్లు సాధించేందుకు కొంత వరకు ఉపకరిస్తాయేమో కాని, వందల్లో, కొన్ని సార్లు వేలల్లో వుండే ఉద్యోగాలు మాత్రం ఖచ్చితంగా వస్తాయనుకోవడం మాత్రం పూర్తిగా భ్రమే. సహజంగా ఏ రాష్ట్రాలలో అయినా గ్రూప్ పరీక్షల నిర్వహణతో ప్రభుత్వాలు ఎంపిక చేసే ఉద్యోగాలు కేవలం వందల్లోనే వుంటాయి. ఒక్క డిఎస్సీ లాంటి పరీక్షలే కొన్ని సార్లు వేలల్లో వుంటాయి. అంతే కాని వందల్లో వుండే గ్రూప్1, గ్రూప్2 పరీక్షలు కేవలం కోచింగ్ సెంటర్లలలో చదువుకున్నవారికే ఉద్యోగాలు వస్తాయన్నది ముమ్మటికీ అబద్దం. ఏ కోచింగ్ సెంటరైనా సరే పరీక్షల్లో మెలుకవలు నేర్పుతారు. పరీక్షల్లో సమయం ఎలా సద్వినియోగం చేసుకోవాలన్నదానిపైనే ఎక్కువ దృష్టిపెడతారు. కాకపోతే పరీక్షల విధానంలో తర్ఫీదు ఇవ్వడంలో కోచింగ్ సెంటర్ల పాత్ర కొంత వరకు ఉపయోగకరమే తప్ప, పూర్తిగా దోహరపడతాయని చెప్పడం మాత్రం శుద్ధ అబద్దం. ఒక తెలివైన అభ్యర్థి కోచింగ్ వెళ్తే ఉద్యోగం సంపాదించుకునే అవకాశం మెరుగౌతుంది. అంతే తప్ప ఆ తెలివైన అభ్యర్థి కేవలం కోచింగ్‌కు వెళ్లడం వల్లనే ఉద్యోగం సంపాదించాడని చెప్పలేం. కారణం ఎంతో మంది కోచింగ్‌కు వెళ్లే స్తోమత లేని వాళ్లు కూడా ఉద్యోగ నిర్వహణ పరీక్షల్లో కూడా ఫస్టు ర్యాంకు సాధించిన వారున్నారు. కోచింగ్ సెంటర్లలో చదువుకున్న వాళ్లందరూ మొదటి ర్యాంకులుసాధించినట్లు పెద్దగా చరిత్రలుకూడా లేవు. అంతే కాదు గ్రూప్1 లో ప్రభుత్వాలు ప్రకటించే కొలువులు ఎన్ని వుంటాయో, తెలంగాణ మొత్తం మీద అన్ని కోచింగ్ సెంటర్లు వున్నాయంటే ఆశ్చర్యపోవనవసరం లేదు.




ఇటీవల కోచింగ్ సెంటర్లలో చదువుకుంటే తప్ప కొలువులు రావన్న భ్రమలు యువతలో బాగా కల్పించారు. ఎందుకంటే ఉద్యోగాల పరంపర అలా కొనసాగడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగాలు పొందిన వారిలో చాల మంది అప్పటి అధికారుల కనుసన్నల్లో నడిచిన కోచింగ్ సెంటర్లలో చదువుకున్న వారికి ఉద్యోగాలు వచ్చినట్లు పెద్దఎత్తున ప్రచారం వుండేది. అందులో కొంత వాస్తవం కూడా వుంది. అందుకే ఉద్యోగార్థులు కోచింగ్ సెంటర్లకు పరుగులు పెట్టడం అలవాటు చేసుకున్నారు. వాళ్లు తయారు చేసిన మెటీరియల్ నుంచే ప్రశ్నలు వస్తాయన్న భ్రమలు కల్పించారు. అదే నిజమైతే ఉద్యోగాలు వచ్చిన వాళ్లంతా కోచింగ్ సెంట ర్లలో చదువుకున్న వాళ్లే అయి వుండాలి. కాని అది ఎప్పుడూ సాధ్యం కాలేదు. కాని అందమైన బ్రోచర్లు తయారు చేయడం, ఉద్యోగాలు పొందిన వారితో ఇంట ర్వ్యూలు చేయించడం మొదలు పెట్టారు. ఇంటి దగ్గరే పూర్తి సమయం చదువుకున్న అభ్యర్థులకు డబ్బులిచ్చి కూడా తమ కోచింగ్ సెంటర్లలో చదువుకున్నట్లు కూడా ప్రచారం చేయించుకుంటూ వస్తున్నారు. దాంతో యువత ఆకర్షితులౌతున్నారు. ఇక సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఆ ప్రచారం మరీ విపరీతమైంది. దాంతో గ్రామీణ యువత కోచింగ్ సెంటర్లవైపు చూడడం అలవాటు చేసుకున్నారు. నిత్యం కోచింగ్‌తోపాటు, పరీక్ష నిర్వహణ వంటివి చేస్తుంటారు. అయినా ఉద్యోగా లు పొందని వారే ఎక్కువగా వుంటారు. తెలంగాణలో కొన్ని వందల కోచింగ్ సెంటర్లు వున్నాయి. అన్నింటి నుంచి ఉద్యోగాలు పొందుతున్న వారు ఎంత మంది? కోచింగ్‌లు తీసుకున్నవారు ఎంత మంది? అన్నది లెక్కేస్తే అసలు బండారం బైటప డుతుంది. ఎలాంటి కోచింగ్ తీసుకోకుండా ఇంటి వద్ద చదువుకున్నవారు కూడా రెండు మూడు ఉద్యోగాలు సంపాదించిన వారు కూడా చాల మంది వున్నారు.



కోచింగ్ సెంటర్ల వ్యాపారం గురించి తెలిస్తే విస్తుపోవాల్సిందే. ఎందుకంటే కోచింగ్ సెంటర్లు విద్యా వ్యవస్థలకు అనుసంధానమై వుండవు. ఎందుకంటే అవి ట్యూషన్ సెంటర్లుగానే పరిగణిస్తారు. కాని కోచింగ్ సెంటర్ల వ్యాపారం వేల కోట్లలో వుంటుంది. ఒక కోచింగ్ సెంటరు ఏర్పాటుకు ఎలాంటి అనుమతి అవసరం లేదు. ఎవరి నుంచి పర్మిషన్లు పొందాల్సిన అవసరం లేదు. ఎలాంటి నిబంధనలు లేవు. ఆంక్షలు అసలే లేవు. ఎందుకంటే అది విద్యా సంస్థలు కాదు. ఒక స్కూల్ ఏర్పాటు చేయాలంటే సవాలక్ష నిబంధనలుంటాయి. ఒక కాలేజ్ ఏర్పాటుకు కూడా అనేక రకాల అనుమతులు పొందాల్సివుంటుంది. కోచింగ్ సెంటర్లు కూడా స్కూళ్ల మాదిరిగానే పనిచేస్తాయి. పైగా స్కూళ్లు, కాలేజీలు వేసవి కాలంలో మూసేస్తారు. కాని కోచింగ్ సెంటర్లు అప్పుడే ఎక్కువ నిర్వహిస్తారు. స్కూళ్లలో ఫీజుల నియంత్రణ, నిబంధనలుంటాయి. ఏ క్లాసుకు ఎంత చార్జి వసూలు చేయాలన్నదానిపై స్పష్టమైన గైడ్ లైన్స్ వుంటాయి. కాని కోచింగ్ సెంటర్లకు ఎలాంటి లెక్క లేదు. ఉద్యోగార్థులు కోచింగ్ కోసం వెళ్లడానికి ఆ సెంటర్ల నిర్వాహకులు నిర్ణయించిన దానికి కట్టుబడే చేరుతుంటారు. కారణం భవిష్యత్తు. ఉద్యోగం వస్తుందన్న నమ్మకం. కొందరు ఒక్కసారి కాకుండా ఉద్యోగం వచ్చే వరకు కోచింగ్ తీసుకుంటూనే వుంటారు. అలా ఏళ్ల తరబడి తీసుకునేవారు కూడా వున్నారు. పలు కోచింగ్ సెంటర్లు మారుతుంటారు. అన్ని కోచింగ్ సెంటర్లకు ఫీజులు వదిలించుకుంటుంటారు. అయినా ఉద్యోగాలు రాని వాళ్లు చాలా మంది వున్నారు. అలాంటప్పుడు కోచింగ్ సెంటర్ల గొప్పదనం ఏమీ లేదు. కాని వాళ్ల వ్యాపారానికి ఢోకా వుండదు. కోచింగ్ సెంటర్లు సంపాదనకు ఎలాంటి ఐటి కూడా అవసరంలేదు. కాని వచ్చే ఆదాయాన్ని ఎవరూ చూపించరు. అందుకు అవసరమైన బిల్లు బుక్కులు కూడా సరిగ్గా వుండవు.

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి®

TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Sunday 21-7-2024 Pages :10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES Vol: 20 Issue: 94 Rs 6.00






Recently they have submitted their application to Deputy CM Bhatti Vikramarka



# Troubled Life Of 250 Home Guards

# CM Revanth Shall Rectify The Problem Of Home Guards

•They are employees in united Andhra Pradesh •Now they become unemployed in their own state



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888



- In previous Netidhatri wrote number of stories on their plights
- Every time rulers gave assurances but nothing have done
- Now Deputy CM Bhatti Vikramarka raised this issue in Assembly
- Previously present Minister Sitakka also took this issue to the Government
- PCC President Jagga Reddy also responded
- KCR deceived them even after gave assurance to reinstate them
- Now they require these jobs for their livelihood
- They kept all their hopes on CM Revanth Reddy
- They lost their jobs for giving slogans 'Jay Telangana'
- Ever after formation of the state still now they are eagerly waiting for posts
- CM shall show his compassion towards them
- They worked for the victory of Congress •Previous rulers totally neglected them
- When you are in opposition you have extended your support
- You only rouse their issue in the Assembly •They relentlessly had roam to solve their problem
- Then Congress demanded for solution •They have fed up with their failure efforts
- One person also attempted for suicide

HYDERBAD,NETIDHATHRI:

These are employees in United Andhra Pradesh. Now they are on roads after losing their jobs. They were Home Guards during United Andhra Pradesh. When movement started for separate Telagana they felt if it happens, their lives will become brighten with raising salaries. With this type of thinking they not only supported the Telangana movement but also once raised slogans in favour of formation of separate state. Immediately then government removed them from their posts. This action made their families to fell on roads. When they fell in deep sorrow for this situation, KCR consoled them and assured to reinstate in their posts. After that Telangana state formed and KCR became Chief Minister. After coming to power KCR forgotten them and never had shown any interest in reinstating them in their posts. Every time he used to postpone their issue against giving solution which may very easy for him, KCR never bothered about these poor removed Home Guards. Even Ministers and MLAs in the previous government also said so many things in favour of them, but done nothing instead dropping crocodile tears.

## What happened?

These are total 250 Home Guards. During United Andhra Pradesh they worked for ten years in these posts. When Telangana movement rouse to peek level, they had joined 'Sakalajanulu'. At that time government employees extended their support to Telangana movement and rouse their slogans in favour of the movement. Then these Home Guards also forced to do like that with the incitement of Telangana agitators. This information reached top officials of the government immediately taken action by removing them from their posts. Fell in deep depression with this government's action Home Guards decided to start their trails for reinstating in their posts. Then these Telangana agitators prevented them from starting their efforts by giving assurance that after getting Telangana they will regain their posts. These Home Guards relayed on their words and remain kept quite. After formation of Telangana, Ministers and MLAs asked them to stay with patience for some time. These persons remain in patience till the end of BRS tenure ten years but nothing happened in favour of them. Like that BRS leadership deceived them in getting their jobs. Once KCR assured in Assembly all those who lost their jobs will get justice by reinstating in their posts but in later period he forgotten these poor jobless Home Guards.

## Number of stories in 'Netidhatri'

'Netidhatri' wrote number of stories on the plights of these Home Guards who lost their jobs. It also consulted then Ministers and concerned MLAs regarding their issue. All of those leaders gave assurances in favour of these Home Guards and told that they will take every possible step to solve their problem. Later they soaked this issue and never do anything in favour of them. Then Present Minister Sitakka who was in opposition raised this issue in Assembly. When she fine there was no response from the government, she exposed entire this episode to media. With this action, then Ministers felt fear assured to take this issue towards KCR. They also requested not to go towards media.

Srinivas Goud who was minister then, also continued as Union leader of Home Guards. Unfortunately even continued in power for ten years, he never shown any interest on this issue of Home Guards. Now recently he arranged media meeting and demanded the government to solve the problem of these poor Home Guards. What astonishing is, when he was in power had done nothing, but now he is demanding for solution. Recently these Home Guards has met PCC Vice-President Jagga Reddy and explained him about their plight and injustice caused to them. Immediately he took them to Deputy Chief Minister Mallu Bhatti Vikramarka and explained everything about what had happened to them. At the same time a requisition letter also given to him. Mallu Vikramarka told them to take this issue towards Chief Minister Revanth Reddy. Since ten years they have been roaming towards every leader whom they felt capable to solve their problem. Till now they have not get any solution for their problem. They have lost all their patience and not in a position to move towards any other leader. One among them recently attempted to commit suicide also. Immediate response from the family members saved his life.


## Hopes on Revanth Reddy

Now these poor Home Guards kept their hopes on CM Revanth Reddy. Since coming to power he is fulfilling his assurances one by one and getting appreciations from all sections for this style of administration. No he also implemented his election assurance on waiver of loans to farmers. He took decision waiver of loans up to Rs.2lakh to the farmers and delighted the farmers. Now these Home Guards are in the hope that they can get rid of their existing problems by reinstating in their posts. Out of 250 Home Guards, 30 belong to the home district of Revanth Reddy. They have already lost their ten years of valuable life due to deceive of BRS leaders. Till now they are eking their lives just by doing daily labour work. If Revanth Reddy takes steps to reinstate them in their previous posts, they can regain their old life. Now they are living with the hope that Revanth Reddy can do justice to them. Even they had not become police, simply satisfied with this Home Guard job. With this job they felt satisfaction for this opportunity to render service to the society. Unfortunately they have deceived by the previous leaders. They have won the elections in the name of Telangana and came to power but greatly neglected the lives of Home Guards who sacrificed their jobs for the sake of Telangana. Now their lives are fell in dark due lack of any employment opportunity. If Chief Minister Revanth Reddy kind enough to take steps in favour of these poor Home Guards, it will illuminate their lives to lead happy life.

నిష్పక్షపాత వార్తల నిజదర్పణం
20 YEARS ANNIVERSARY
నేటిధాత్రి ®
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

## తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు..

### ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ



హైదరబాద్,నేటిధాత్రి: చిలికా సరస్సు సమీపంలో ఒడిశా తీరంలోని అల్పపీడనం కొనసాగుతుందని.. పూరికి 40 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని తెలిపింది. వాయువ్య దిశగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా కదులుతూ 12గంటల్లో క్రమంగా బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని పేర్కొంది. శనివారం నుంచి ఆదివారం ఉదయం వరకు ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.ఆదివారం నుంచి సోమవారం ఉదయం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబాబాద్, నారాయణపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. దాంతో ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గడిచిన 24గంటల్లో కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, ఖమ్మం, నల్గొండ, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల జోగులాంబ జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ములుగు జిల్లాలో వెంకటపురంలో అత్యధికంగా పది సెంటీమీటర్లకుపైగా వర్షాపాతం నమోదైంది.

ఆదివారం 21-07-2024 పేజీలు : 10 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 94 రూ॥ 6.00



## జలమయం... జాగ్రత్తగా ఉండాలి

**వాయుగుండం ప్రభావంతో విస్తారంగా వర్షాలు**

- భారీ వర్షాలతో కృష్ణా, గోదావరి నదుల్లో వరద ఉధృతి
- ప్రాజెక్టులకు భారీగా వచ్చి చేరుతున్న నీరు
- పలు ప్రాంతాల్లో సింగరేణి బొగ్గు ఉత్పత్తికి అంతరాయం
- పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం
- అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు సీఎస్ ఆదేశం

10 లో

## జంట నగరాల్లో ముసురు

### అధికారులను అప్రమత్తం చేసిన మేయర్

హైదరాబాద్,నేటిధాత్రి: గ్రేటర్ హైదరాబాద్‌లో గత రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. హైదరాబాద్‌కు అతి భారీ

10 లో





## నియామకాల కోసమే తెలంగాణ పోరాటం

## గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం

### నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత
- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇకనుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం : సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి

6 లో



## నేడు ఢిల్లీకి సీఎం రేవంత్

- రేండ్రోజుల పాటు ఢిల్లీలోనే మకాం
- కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు
- మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ

6 లో

## రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్



- సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు
- కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు
- అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం
- తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి
- వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సీఎం రేవంత్

6 లో



## పాఠశాలల పనివేళల్లో మార్పులు

### ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్

7 లో

హైదరాబాద్,నేటిధాత్రి: తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి
- నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు

హైదరాబాద్,నేటిధాత్రి: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు

6 లో





## నిరుద్యోగులపై రేవంత్ ప్రభుత్వం కక్ష

- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- మా ఎమ్మెల్యేలు బెదిరించి చేర్చుకుంటున్నారు
- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్ బృందం

హైదరాబాద్,నేటిధాత్రి: మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను

7 లో

## కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం

- నిండు కుండలా మేడిగడ్డ బ్యారేజీ'
- కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డనే సాక్ష్యం : కేటీఆర్

7 లో



## నిరుద్యోగ భృతిపై మోసం

- జాబ్ క్యాలెండర్ ఊసే లేదు
- యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

7 లో



## ప్రముఖ కవి జయరాజ్‌కు గుండెపోటు..

- నిమ్స్ దవాఖానకు తరలించిన కుటుంబ సభ్యులు
- వైద్యుల పర్యవేక్షణలో జయరాజ్

6 లో



6 లో

## కమీషన్ల కోసమే కాళేశ్వరం రీ డిజైన్

మేడిగడ్డ కేసీఆర్ హయాంలోనే కూలింది

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం


## అభివృద్ధి పనులకు నిధులు విడుదల చెయ్యండి కార్పొరేటర్ ప్రభుదాస్






**దేస్క్, నేటిధాత్రి:** మీర్పెట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఎల్ బి నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసి డివిజన్లలో అభివృద్ధి పనులు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

# చినుకు పడితే చిత్తడే, పంట పొలాలను తలపిస్తున్న రోడ్లు

- డబుల్ రోడ్డు మంజూరై సంవత్సరాలు గడిచిన పూర్తి కానీ పనులు..
- నరకయాతన పడుతున్న రైతులు, ప్రజలు, ప్రయాణికులు
- ప్రభుత్వం మారిన పట్టించుకోని అధికారులు








**ఓదెల, (పెద్దపల్లి), నేటిధాత్రి:**
ఓదెల మండలం లోని మడక నుండి గుంపుల వరకు డబుల్ రోడ్డు సిఆర్ఎఫ్ నిధుల ద్వారా మంజూరు అయ్యి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు రోడ్డు పనులు పూర్తి కాకపోవడం పై అటు వాహన దారులు,ప్రజలు రైతులు వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రోడ్డు మొత్తం పూర్తిగా పాడై చినుకు పడితే చాలు పంట పొలాలను తలపిస్తుంది..అటు జమ్మికుంట నుండి సుల్తానాబాద్ కు ఇటు సుల్తా నాబాద్ నుండి జమ్మికుంటకు నిత్యం వచ్చి పోయే వాహన చోదకులకు, రైతులకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు ప్రమాదకరంగా మారింది.శిలాఫలకం శంకుస్థాపన కోసం గత ప్రభుత్వం మడక నుండి పోత్కపల్లి ఊరు చివర వరకు మాత్రమే రోడ్డు వేసి శంకుస్థాపన చేశారు. తర్వాత శాసన సభ ఎన్నికల ముందు పోత్కపల్లి నుండి బాయమ్మ పల్లె ఊరు చివర వరకు మాత్రమే రోడ్డు అరకొర గా వేశారు.బాయ మ్మ పల్లె ఉరు చివర నుండీ గుంపుల వరకు పనులు కాస్త మొరం పోసి వదిలేశారు.ప్రభుత్వం మారి నెలలు గడుస్తున్న ఈ రోడ్డు పనులు ప్రారంభం కాక పోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.బయమ్మ పల్లె నుండి గుంపుల మనేరు బ్రిడ్జ్ వరకు రోడ్డు అత్యంత దారుణంగా మారింది. ఆదమర్చి వాహనాన్ని నడిపితే ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయం భయంగా ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రయాణి కులు, ప్రజలు వాపోతున్నారు.ఇటీవల ఆ గుంతల్లో పడి కొందరు కాళ్లూ, చేతులూ విరగ్గొట్టుకున్న సంఘటనలు చాలా జరిగాయి. ఓదెల మండలం లోని పోత్కపల్లి, శానగొండ, బయమ్మ పల్లే, ఇందుర్తి, గూడెం, గుంపుల గ్రామాల్లో ఎవరికి ఏ ఆపద వచ్చినా అంబులెన్స్ కూడా రావడానికి ఆలోచించుకునే పరిస్థితి వచ్చిందని, కనీసం ఇప్పటికైనా పెద్దపల్లి ఎమ్మెల్యే, జిల్లా ఉన్నత అధికారులైన చొరువ తీసుకుని ఈ రోడ్డు పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని ప్రజల ఇబ్బందుల కు మోక్షం కలిగించాలని ప్రజలు కోరుతున్నారు.

# చినుకుతో చిగురించిన ఆశ!

- జోరు గా మొదలైన వరి నాట్లు!!
- గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులలో ఆశలు చిగురించాయి.





**వేములవాడ రూరల్ నేటిధాత్రి:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో వేములవాడ రూరల్ మండలంలో విస్తృతంగా గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రైతులలో ఆశలు చిగురించాయి. వర్షాలు సకాలంలో పడకపోవడంతో వానకాలం పంట సాగు కష్టమని భావించిన రైతులకు తుఫాన్ రాకతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వేసిన పత్తిచేలు వాడు పట్టడంతో నిరాశ పడుతున్న రైతులకు వర్షాలు రాక ఆనందింపజేస్తున్నాయి. మూడు రోజులు వర్షాలు విస్తారంగా కురవడంతో బోరుబావుల కింద వరి నాట్లు జోరుగా మొదలయ్యాయి. వేములవాడ రూరల్ మండలం లో మొత్తం 10 వేల ఎకరాలలో వరి సాగు మరియు 4 వేల ఎకరాల్లో పత్తి సాగు చేశారు.అని మండల వ్యవసాయ అధికారి జి సాయికిరణ్, వ్యవసాయ విస్తరణ అధికారి సందీప్ తెలిపారు
వర్షాలు కురవకపోవడంతో నిరాశ చెందుతున్న రైతులకు ఒక్కసారిగా వర్షాలు పడటం వలన పత్తిచేలు ఊపిరి అందుకున్నాయి.ప్రస్తుత వర్షాల వలన వరి నాట్లను ముమ్మరం చేసిన రైతులు పూర్తిస్థాయిలో వరి నాట్లు వేసేందుకు రైతులు వరి మడులు సిద్ధం చేసుకుంటున్నారు. వాడు దశలో ఉన్న పత్తి చేనుకు కురిసిన వర్షాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### ఆలస్యమైనా.. ఆశా జనకంగానే

తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తుండ డంతో రైతులు వరి నాట్లు వేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈసారి వర్షాలు కొద్దిగా ఆలస్యమైనా ముదు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రైతుల ఆశలు చిగురిస్తున్నాయి సీజన్ ప్రారంభంలో వర్షాలు సక్రమంగా కురియక పోవడంతో బోరు బావుల్లో నీటి మట్టాలు తగ్గిపోయాయి. తుకాలు పెరిగినా నీరు సరిపోకపోవడంతో నాట్లు ఎలా వేయాలా అని అన్నదాతలు సతమతమవుతున్న సమయంలో తుపాను కారణంగా వర్షాలు కురుస్తుండడంతో చెరువులు, కుంటలు, జలకళను సంతరిం చుకుంటున్నాయి దీంతో సాగునీటికి ఇబ్బంది ఉండదనే భరోసాతో వరి సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు.

# ఎడతెరిపిగా కురుస్తున్న భారీ వర్షాలు


- కార్పొరేటర్ డివిజన్ లో పర్యటన అధికారులతో కలిసి



**కాప్రా, నేటిధాత్రి:** రెండు రోజులుగా ఎడతెరిపిగా కురుస్తున్న వర్షల నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాలల్లో ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, వివిధ వర్షాభావ ప్రాంతాలలో ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అలాగే రాబోవు రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురావనున్న నేపథ్యంలో డివిజన్ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఇంజినీరింగ్ అధికారులు ఈ ఈ హరిలాల్, డి ఈ రూపా, ఏ ఈ శ్రవంతి, స్థానికులు ఎం డి బాబు, పైళ్ల ప్రవీణ్, దయాకర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# బెల్లంపల్లి తహసిల్దార్ కి వినతి పత్రం అందించిన ముదిరాజ్ నాయకులు

- ముదిరాజ్ లను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలని డిమాండ్



**మంచిర్యాల, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ సంఘం ఆధ్వర్యంలో తహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ ప్రజలు 48 లక్షల మంది జనాభా కలిగి ఉన్నారు. వీరి ఆర్థిక స్థితిగతులపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పటి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులు ఉన్నప్పుడు అభయహస్తం ఎన్నికల మేనిఫెస్టో లో ముదిరాజ్ కులాన్ని బీసీ-డి నుంచి బీసీ-ఏ లోకి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మారుస్తామని హామీ ఇచ్చారు .అందులో భాగంగానే శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కేంద్ర మండల కార్యాలయంలో సంబంధిత అధికారులకు వినతి పత్రాలు అందించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ముదిరాజ్ కులాన్ని బిసి-డినుంచి బీసీ-ఏలోకి మార్చాలని ముదిరాజ్ మహాసభ ద్వారా బెల్లంపల్లి నియోజకవర్గం అధ్యక్షులు నెల్లి రమేష్ డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సాదు, శ్రీధర్, పోలు కొమరయ్య, పోలు రమేష్, మత్తమారి ఉమా మహేష్, ముదిరాజ్ కులస్తులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ల సమస్యలను పరిష్కరించండి



**మొగుళ్ల పెల్లి, నేటిధాత్రి:**
రాష్ట్రంలో ముదిరాజ్ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ముదిరాజ్ కుల సంఘం జిల్లా నాయకులు చెక్క శ్రీధర్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగ్గుల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అధిక జనాభా కలిగి ఉన్న ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడ్డారన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హాయంలో జీవో నెంబర్ 15 ద్వారా ముదిరాజులను బిసి-డి నుంచి ఏ గ్రూపులోకి మార్చారని, సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ నేటి వరకు అమలు కాకపోవడంతో ఉద్యోగ నియామకాలలో ముదిరాజ్ యువత తీవ్రంగా నష్టపోతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ మేనిఫెస్టోలో ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏలోకి మారుస్తామని చెప్పడంతో గంపడంత ఆశతో ముదిరాజు కులస్తులు ఎదురుచూస్తున్నారని, సీఎం చొరవ తీసుకొని ముదిరాజ్ కులస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు.

# అశోక్ నగర్ కాలనీ నందు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు అర్జున్ అధ్యక్షతన జరిగిన మాల మహానాడు ముఖ్య




**భద్రాచలం, నేటిధాత్రి:**
మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్ మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం కరకట్ట కింద నివాసం ఉంటున్న పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసినారు ఇప్పుడు ఈ ప్రభుత్వ అయినా గోదావరి వచ్చి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే చూస్తున్నారు తప్ప ఇప్పటివరకు డబల్ బెడ్ రూమ్ గోదావరి పట్టి నీళ్లల్లో ఉన్నవారికి డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వట్లేదని దాసరి అన్నారు గతంలో సర్వే చేసిన విధంగా డబల్ బెడ్ రూములు తక్షణమే పేదలకు మంజూరు చేయాలని ఎన్ని ప్రభుత్వాలు మారినా పేద వర్గాల బ్రతుకులు మారటం లేదని ఇప్పటికైనా డబల్ బెడ్ రూమ్ ఇల్లును పేద ప్రజలకు ఇవ్వాలని ప్రభుత్వం అధికారులు అలాగే ఎమ్మెల్యే ని తక్షణమే చర్యలు చేపట్టాలని దాసరి శేఖర్ అన్నారు ఈ కార్యక్రమంలో రవి దాసు శ్రీను రాజకుమార్ రాజశేఖర్ చిట్టి జయ కుమారి రమ ఉజ్వల తదితరులు పాల్గొన్నారు

# నేటి మంత్రుల పర్యటన రద్దు



**భూపాలపల్లి నేటిధాత్రి:**
భూపాలపల్లి నియోజకవర్గంలోని కొత్తపల్లిగోరి మండలంలో ఎమ్మార్వో, ఎంపీడీవో భవన నిర్మాణాలకు శంకుస్థాపన, గణపురం మండలం మైలారం గుట్టల్లో ఇండస్ట్రియల్ పార్కు శంకుస్థాపన, భూపాలపల్లి లోని వంద పడకల ఆసుపత్రిలో సెంట్రల్ డ్రగ్ స్టోర్ ప్రారంభోత్సవం డాక్టర్స్ క్యాంటీన్, భూపాలపల్లి కలెక్టరేట్లో నిర్వహించబోయే రివ్యూ కార్యక్రమాలన్నింటినీ కూడా రద్దు చేయడం జరిగిందని.., కావున, నేడు మంత్రుల పర్యటన రద్దు భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం ఉదయం వర్షంలోనే తడుస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగీలాల్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి, చిట్యాల సీఐలు నరేష్, మల్లేష్, భూపాలపల్లి, గణపురం ఎస్సైలు ప్రసాద్, సాంబమూర్తి హైదరాబాద్ హెడ్ ఆఫీస్ ఇండస్ట్రియల్ జీఎం రవి, ఇండస్ట్రియల్ వరంగల్ జోనల్ మేనేజర్ స్వామి ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గణపురం మండలం గాంధీనగర్ శివారులోని ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాట్ల పనులను పరిశీలించారు. కాగా, రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో, రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న కారణంగా నేడు భూపాలపల్లి నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమాలన్నీ రద్దు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలియజేస్తున్నాం త్వరలోనే శంకుస్థాపన తేదీలను ప్రకటిస్తామని, ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా మిత్రులు గమనించి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని తల్లితండ్రులు కోరిన కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు బొడ్డున సంధ్యారాణి



**నస్పూర్ (మంచిర్యాల), నేటిదాత్రి:** మంచిర్యాల జిల్లా నస్పూర్ మండల కేంద్రం లోని 12 వ వార్డ్ తాళ్లపెల్లి ఆర్ ఆర్ కాలని లో ఉన్నటువంటి జిల్లా ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన మీటింగ్ లో విద్యార్థుల తల్లిదండ్రుల తో పాటు పాఠశాల టీచర్ లు పాల్గొన్నారు. పాఠశాల టీచర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాల లో చదువు కునే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగడానికి టీచర్లు దానికి అనుగుణంగా పనిచేస్తున్నారని అన్నారు. విద్యార్థులకు విద్యాబోధన తో పాటు క్రమశిక్షణ ప్రయివేట్ పాఠశాల కంటే ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోదిస్తున్నారని అన్నారు. అందువల్ల తల్లి దండ్రులు తమ పిల్లలను అధిక ఫీజులు కట్టి ప్రైవేట్ స్కూళ్ల కు పంపించే కంటే ఫ్రీగా చెప్పే ప్రభుత్వ స్కూళ్ల కు పంపించాలని పండెండోవ వార్డ్ కౌన్సిలర్ బొద్దున సంధ్యారాణి విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.విద్యార్దులను ప్రయోజకులుగా చెయ్యడానికి ప్రభుత్వ టీచర్లు ఒక కమిట్మెంట్ తో పనిచేస్తున్నారని అన్నారు. పాఠశాల లో ఉన్న సమస్యలను ఎంఎల్ఏ ప్రేమ్ సాగర్ రావు గారి దృష్టికి తీసుకెళ్ళి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కాంగ్రెస్ మండల మహిళ అధ్యక్షురాలు 12వ వార్డు కాన్సిలర్ బొద్దున సంధ్యారాణి అన్నారు.

# గాంధారి మైసమ్మ బోనాల జాతర వాల్ పోస్టర్ల విడుదల

- జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తాం
- ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పారుపల్లి తిరుపతి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:**
బొక్కలగుట్ట జాతీయ రహదారి సమీపంలోని గాంధారి మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో ఆషాడమాస బోనాల జాతర ఈనెల 28న నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆలయ కమిటీ మైసమ్మ జాతర వాల్ పోస్టర్లను విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పారుపల్లి తిరుపతి మాట్లాడుతూ.... గాంధారి మైసమ్మ దేవాలయంలో గత 19 సంవత్సరాలుగా ఆశాడ మాసంలో బోనాల జాతర నిర్వహిస్తున్నామని, ఈ సంవత్సరంతో 20 వసంతాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ నెల 28 ఆదివారం రోజున అంగరంగ వైభవంగా బోనాల జాతరను నిర్వహిస్తామని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామకృష్ణాపూర్, మందమర్రి పోలీస్ వారి సహాయ సహకారాలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. మంచిర్యాల, ఆసిఫాబాద్, పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లాల పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు జాతరకు విచ్చేసి జాతరను విజయవంతం చేయాలని కోరుతున్నామని అన్నారు. జాతర ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరపబడుతున్న నేపథ్యంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరుతున్నామని అన్నారు. వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జక్కుల సమ్మయ్య, ఉపాధ్యక్షులు భీమ సుధాకర్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సభ్యులు కనకయ్య, మల్లేష్, కుమార్, శ్రీనివాస్, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి రుణమాఫీ అమలు చేయాలి

- గణపురం సొసైటీ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి
- ప్రభుత్వ షరతులతో రైతుల ఇబ్బద్దులు
- గణపురం సొసైటీ లో ఏ ఒక్కరికీ జరగని లబ్ది
- అందరు అర్హులే మాఫీ చేయాలి



**గణపురం నేటిధాత్రి:** గణపురం మండలంలో షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని గణపురం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ అమలు చేయడంలో పెట్టిన షరతులతో చాలా మంది రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని గణపురం మండలంలోని సొసైటీ లో ఏ ఒక్క రైతుకు రుణమాఫీ జరగలేదని జిల్లా కలెక్టర్ స్పందించి చొరవ తీసుకుని రైతులకు న్యాయం చేయాలని కోరారు స్థానిక ఎమ్మెల్యే రాజకీయలు పక్కనపెట్టి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వంతో పోరాడాలని అన్నారు లేని పక్షంలో ఆగస్టు15 తర్వాత రైతులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ ని పరిగణలోనికి తీసుకుంటే సొసైటీ రైతులందరూ అర్హత పొందుతారు గత బి ఆర్ ఎస్ పార్టీ ప్రభుత్వం కెసిఆర్ అమలు చేసిన రుణమాఫీ ని పరిగణలోకి తీసుకుంటే 2021-2022 లో సుమారు రెండు కోట్ల రూపాయలు 3 విడుతలుగా మాఫీ జరిగిందని అప్పటికి రెన్యూవల్ అగ్రిమెంట్ అయితే అందరు అర్హత పొందుతారని గతంలో ఈ విషయంలో స్థానిక ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి అన్నారు

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ



# మల్టీ పర్పస్ సిబ్బందికి రైన్ కోటు గొడుగు అందజేత



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామపంచా యతీలో పనిచేస్తున్న మల్టీ పర్పస్ సిబ్బందికి శనివారం నెక్స్ట్ జనరేషన్ యూత్ మరియు పవనసుత ట్రేడర్స్ ఆధ్వర్యంలో మూలగుండ్ల సందీప్ రెడ్డి మల్టీపర్పస్ సిబ్బందికి రైన్ కోటు మరియు గొడుగు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో మల్టీపర్పస్ సిబ్బంది లేకపోతే గ్రామ ప్రజలు అనారోగ్య బారిన పడే అవకాశం ఉంది ఎందుకంటే వారు ఎప్పటికప్పుడు గ్రామంలోని వాడలు తిరుగుతూ రోడ్లకు ఇరువైపులు ఉన్న పిచ్చి చెట్లను తొలగిస్తూ కాలువలను శుభ్రం చేస్తూ నీరు నిలువ ఉండకుండా గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్నారు. కాబట్టి వారిని గుర్తించి మా యొక్క సహాయంగా వారికి రైన్ కోట్లు గొడుగు అందించా మన్నారు. మల్టీపర్పస్ సిబ్బంది యూత్ కు మరియు పవనసుత ట్రేడర్స్ వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.




# సిపిఆర్,ఈసీజీ యొక్క ఆవశ్యకతను విద్యార్థులు నేర్చుకోవాలి.!

- ♦విద్యార్థులు కార్డియా గురించి ప్రజలకు తెలియజేయాలి..!
- ♦వర్క్ షాప్ నేటి నుండి 26వ తేదీ వరకు నిర్వహణ.

**హనుమకొండ జిల్లా నేటిధాత్రి:** హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యా సంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రాంనగర్ హనుమకొండ వారు వర్క్ షాప్ ఆన్ ఇంటర్ప్రిటేషన్ ఆఫ్ ఈసీజీ ఇన్ కార్డియోలాజిక్ ఎమర్జెన్సీస్ అనే అంశాన్ని డాక్టర్ సి. మమతారెడ్డి, ప్రొఫెసర్ అండ్ హెడ్, కార్డియాలజీ విభాగం, ఎంజీఎం హాస్పిటల్, వరంగల్ వారు వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫార్మా డీ డిపార్ట్మెంట్ వారితో ప్రారంభించినారు. ఈ వర్క్ షాప్ లో సి పి ఆర్, ఈసీజీ యొక్క ప్రాముఖ్యతను అత్యవ సర సమయంలో సి పి ఆర్, ఈసీజీలు రోగుల ప్రాణాలను కాపాడటంలో ఏ విధంగా దోహదపడతాయో విద్యార్థు లందరికీ వీటి యొక్క విశిష్టతను, సరైన రీతిలో ఫార్మసిస్ట్ అనుసరించాల్సిన బాధ్యతలను నేర్పించడమే ఈ వర్క్ షాప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని డాక్టర్ సి మమతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడు తూ ఈ కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతివారు గుండెకు సంబంధించిన వ్యాధులకు గురి అవుతున్నారని అందుకుగాను మనమందరం ఈ గుండె రోగాలకు సంబంధించిన లక్షణాలను, సిపిఆర్, ఈసీజీ, ఫార్మసిస్ట్ యొక్క ఆవశ్యకతను, విద్యార్థుల ందరికీ దీనికి తగిన పరికరాలను, టెస్టులను ట్రీట్మెంట్ ఆప్షన్స్ లని ఈ వర్క్ షాప్ ద్వారా నేర్చుకొని తద్వా రా ప్రజలకు తగు సమయంలో ఉపయోగపడగలరని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరి ంచగలరని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో డాక్టర్ బి ఎస్ శరవణభవ హెచ్ఓడి ఫార్మా డీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు హెచ్ఓడి ఫార్మకాలజీ, డాక్టర్ ఆర్. లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ వి స్నేహప్రియ, డాక్టర్ జి లావణ్య, డాక్టర్ టి శ్రీవర్ష, రాహుల్ ఫార్మా డి ఆరు సంవత్సరాల ఇంటర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు. సిపిఆర్,ఈసీజీ యొక్క ఆవశ్యకతను విద్యార్థులు నేర్చుకోవాలి.!

# విద్యార్థులు కార్డియా గురించి ప్రజలకు తెలియజేయాలి



▶▶వర్క్ షాప్ నేటి నుండి 26వ తేదీ వరకు నిర్వహణ

**హనుమకొండ, నేటిధాత్రి:**
హనుమకొండ నగరంలోని ప్రముఖ వాగ్దేవి విద్యా సంస్థల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ రాంనగర్ హనుమకొండ వారు వర్క్ షాప్ ఆన్ ఇంటర్ప్రిటేషన్ ఆఫ్ ఈసీజీ ఇన్ కార్డియోలాజిక్ ఎమర్జెన్సీస్ అనే అంశాన్ని డాక్టర్ సి మమతారెడ్డి, ప్రొఫెసర్ అండ్ హెడ్, కార్డియాలజీ విభాగం, ఎంజీఎం హాస్పిటల్, వరంగల్ వారు వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఫార్మా డీ డిపార్ట్మెంట్ వారితో ప్రారంభించినారు. ఈ వర్క్ షాప్ లో సి పి ఆర్, ఈసీజీ యొక్క ప్రాముఖ్యతను అత్యవసర సమయంలో సి పి ఆర్, ఈసీజీలు రోగుల ప్రాణాలను కాపాడటంలో ఏ విధంగా దోహదపడతాయో విద్యార్థులందరికీ వీటి యొక్క విశిష్టతను, సరైన రీతిలో ఫార్మసిస్ట్ అనుసరించాల్సిన బాధ్యతలను నేర్పించడమే ఈ వర్క్ షాప్ యొక్క ముఖ్య ఉద్దేశం అని డాక్టర్ సి మమతారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో ప్రిన్సిపాల్ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా ప్రతివారు గుండెకు సంబంధించిన వ్యాధులకు గురి అవుతున్నారని అందుకుగాను మనమందరం ఈ గుండె రోగాలకు సంబంధించిన లక్షణాలను, సిపిఆర్, ఈసీజీ, ఫార్మసిస్ట్ యొక్క ఆవశ్యకతను, విద్యార్థులందరికీ దీనికి తగిన పరికరాలను, టెస్టులను ట్రీట్మెంట్ ఆప్షన్స్ లని ఈ వర్క్ షాప్ ద్వారా నేర్చుకొని తద్వారా ప్రజలకు తగు సమయంలో ఉపయోగపడగలరని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి ఎస్ శరవణభవ హెచ్ఓడి ఫార్మా డీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ ఈ వెంకటేశ్వర్లు హెచ్ఓడి ఫార్మకాలజీ, డాక్టర్ ఆర్. లక్ష్మీ కళ్యాణి, డాక్టర్ వి స్నేహప్రియ, డాక్టర్ జి లావణ్య, డాక్టర్ టి శ్రీవర్ష, రాహుల్ ఫార్మాడి ఆరు సంవత్సరాల ఇంటర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ షాప్ తేదీ 20 నుండి 26 వరకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

# వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

▶▶దుగ్గొండి ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు.

▶▶మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సై పర్యటన.





**నర్సంపేట, నేటిధాత్రి:**
మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వీరోజు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. దుగ్గొండి మండలంలోని ప్రజలు రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద, కరెంటు తీగల కింద, నివసించకూడదని తెలిపారు. పశువులను చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద కట్టి వేయకూడదన్నారు. వాగులు,వర్రెలు,నీరు ఎక్కువగా ప్రవహించే సమయంలో వాగులు దాటకూడదని పేర్కొన్నారు. చెరువులు ముత్తడి పోసే సమయంలో చాపల కోసం నీటిలోకి దిగకూడదని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించకుండా అందుబాటులో ఉన్న తెలిసిన వారి ఇండ్లలో గానీ ప్రభుత్వ బాగా భవనాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికల యందు, ప్రస్తుతం నివాసం ఉండాలని ప్రజలకు సూచించారు. అందుబాటులో నివాస స్థలం లేకుంటే పోలీసులకు సమాచారం ఇస్తే రెవెన్యూ అధికారులు సహకారంతో పునరావాసం కల్పిస్తామని ఎస్సై తెలిపారు. వాగులు ఉప్పొంగి, చెరువు కట్టలు తెగి, చెట్లు పడిపోయిన, కరెంటు స్తంభాలు కూలిపోయిన, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిన, వెంటనే పోలీసులకు అలాగే అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు తెలుపాలని ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను పరిశీలించారు.

# ల్యాబ్ లను పరిశుభ్రం చేసిన విద్యార్థులు



**కేయూ క్యాంపస్, నేటిధాత్రి:**
శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సెన్స్ కళాశాల లోని కెమిస్ట్రీ భాగం ల్యాబ్లను విద్యార్థులు శుభ్రం చేశారు. రసాయన శాస్త్రం ల్యాబ్ లో పరికరాలను సక్రమంగా అమార్చడం మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ సుంకరి శ్రీదేవి మరియు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గత మూడు వారాల నుంచి ప్రతి శనివారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి





**నర్సంపేట, నేటిధాత్రి:**
నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారా వుపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీ స్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిష నర్ ముందుగా స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ భవనంపై వున్న సెంట్రి పోస్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని పోలీస్ కమిషనర్ సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను సీపీ అడిగితెలుసు కోవడంతో పాటు, పెండింగ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్థానిక ఎస్సై అరుణ్ ను అడిగి తీసుకున్నారు. అలాగే పలు కేసులకు సంబంధించిన కేసు డైరీలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ కార్మికుల బదిలీలను నిలిపివేయాలి

▶▶ధర్మసమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మంద రమేష్



**హసన్ పర్తి, నేటిధాత్రి:** పరిశుద్ధ కార్మికుల బదిలీల వలన ఎంతో మంది కార్మికులు ఆరోగ్యపరంగా శారీరకంగా మానసికంగా ఇబ్బంది పడాల్సి వస్తుందని 70 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వంలో బదిలీలు చేయలేదని తెలిపారు. ముఖ్యంగా ఈ బదిలీ కార్మికులలో ఎక్కువ శాతం దళిత బహుజన సామాజిక వర్గాల నుండే ఉన్నారు వారు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది ఈ బదిలీ వెంటనే నిలిపివేసే విధంగా స్థానిక మంత్రులు చొరవ తీసుకొని కార్మికులు ఇబ్బంది ఉ ఒడకుండా చూడాలని ధర్మసమాజ్ పార్టీ తరపున కోరడం జరుగుతుంది.

# అభయ హస్తం హామీలు అమలు పర్చాలి

- ♦రాష్ట్ర మత్స్య అభివృద్ధి బోర్డు నెలకొల్పాలి
- ♦మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్ లకు స్థానం కల్పించాలి
- ♦ముదిరాజు కులస్తులను బిసి-డి నుండి బీసీ-ఏ లోకి మార్చాలి
- ♦బిఏవరంగల్ ముదిరాజ్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగరబోయిన ఉ మేష్ ముదిరాజ్



**నేటిధాత్రి, వరంగల్** మత్స్యకారుల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర మత్స్య అభివృద్ధి బోర్డు నెలకొల్పాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తు వరంగల్ ముదిరాజ్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగరబోయిన ఉమేష్ ముదిరాజ్ ఆద్వర్యంలో ఖిలా వరంగల్ తహసీల్దార్ నాగేశ్వరరావుకి శనివారం వినతి పత్రం అందించారు. ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ నుండి తహసీల్దార్ కార్యాలయనీకి ముదిరాజ్ కులస్తులందరూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజనీకాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజ్ లకు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేసే చేప పిల్లలకు బదులు, నగదు బదిలీ చేస్తే ముదిరాజ్ లకు ఉపయోగకరంగా ఉంటుందని కోరారు. ముదిరాజ్ ల కొరకు ముదిరాజ్ ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటు చేసి 1000కోట్ల నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. చెరువులు కుంటలపై ముదిరాజులకు సంపూర్ణ హక్కులు కేటాయించాలని, మంత్రివర్గ విస్తరణలో ముదిరాజులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రణాళికలో మాటిచ్చినట్లు ముదిరాజ్ లను బిసి-డి నుండి బిసి-ఏ లోకి మార్చడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణం విధానపర నిర్ణయం తీసుకుంటారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పరి సోమన్న, ముదిరాజ్ ఎన్నారై రాష్ట్ర అధ్యక్షులు శానబోయిన రాజ్ కుమార్, నర్ర ప్రతాప్, సిరబోయిన వాసుదేవ్ , రావుల రాజేష్, బోళ్ళ కుమారస్వామి, బొజ్జ కుమార్ స్వామి, మేకల కుమార్, సూరయ్య, సారయ్య, గీకూరు సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.


# ఆర్టీసీ విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలి

♦ఐఎన్టీయూసీ ఎస్ డబ్ల్యూయూ నాయకుడు గొలనకొండ వేణు



**నర్సంపేట, నేటిధాత్రి:**
వచ్చే జూలై 23 నుండి జరుగబోయే అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు సమావేశాలలో ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్ ను ప్రకటించాలని ఆర్టీసీ ఐఎన్టీయూసీ ఎస్ డబ్ల్యూయూ నర్సంపేట డిపో నాయకుడు గొలనకొండ వేణు సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన పథకాలైన మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఆసరా ఫెన్షన్స్, ఏక కాలంలో రైతులకు రికార్డ్ స్థాయిలో 2 లక్షల రుణ మాఫీ చేస్తూ దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికుల ఆత్మగౌరవం ఐనటువంటి ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్ ను కూడా వచ్చే జూలై 23 నుండి జరుగు అసెంబ్లీ సమావేశాలలో ప్రకటించి యావత్ టీజీఎస్ ఆర్టీసీ కార్మికులకు కానుకగా అందించి ఆర్టీసీ కార్మికుల జీవితాలలో వెలుగులు నింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావాలని, రేవంత్ రెడ్డి సీఎం కావాలని ఆర్టీసీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులందరు బలంగా కోరుకున్నారని, ఆ కళ నెరవేరడంతో ఆర్టీసీ కుటుంబాలు సైతం పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారని ఆయన గుర్తు చేశాడు. 90 శాతం పూర్తి అయ్యి, అడుగు దూరంలోనున్న ఆర్టీసీ ప్రభుత్వ విలీనం అపాయింటెడ్ డేట్ కోసం యావత్తు తెలంగాణ ఆర్టీసీ కార్మికులు ప్రతి రోజు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారని ఆయన అన్నారు.

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**నల్లబెల్లి , నేటిధాత్రి:**
మండలంలో కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రశాంత్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం శాఖ హెచ్చరికలు జారీ చేసిందన్నారు. మండలంలోని ప్రజలు రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద, కరెంటు తీగల కింద, నివసించకూడదని తెలిపారు. అలాగే పశువులను చెట్ల కింద, కరెంటు పోల్స్ కింద కట్టి వేయకూడదన్నారు. వాగులు,వర్రెలు,నీరు ఎక్కువగా ప్రవహించే సమయంలో వాగులు దాటకూడదని చెరువులు ముత్తడి పోసే సమయంలో చాపల కోసం నీటిలోకి దిగకూడదని చెప్పారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించకుండా అందుబాటులో ఉన్న తెలిసిన వారి ఇండ్లలో గానీ ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీలు, రైతు వేదికల యందు, ప్రస్తుతం నివాసం ఉండాలని ప్రజలకు సూచించారు. అందుబాటులో నివాస స్థలం లేకుంటే పోలీసులకు సమాచారం ఇస్తే రెవెన్యూ అధికారులు సహకారంతో పునరావాసం కల్పిస్తామని ఎస్సై తెలిపారు. వాగులు ఉప్పొంగి,చెరువు కట్టలు తెగి, చెట్లు పడిపోయిన,కరెంటు స్తంభాలు కూలిపోయిన, శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోయిన, వెంటనే పోలీసులకు అలాగే అందుబాటులో ఉన్న సంబంధిత అధికారులకు సమాచారం తెలుపాలని ఎస్సై ప్రశాంత్ బాబు పేర్కొన్నారు.

# వంద పడకల హాస్పిటల్ ను వెంటనే పూర్తి చేయాలి



**పరకాల, నేటిధాత్రి:** వంద పడకల హాస్పిటల్ నిర్మాణం ఇప్ప టివరకు పూర్తి కాకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యానికి నిదర్శనమని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ విమర్శించారు. గత ప్రభుత్వం హయాం లో వంద పడకల నిర్మాణము చేపడితే, ఇప్పటివరకు పనులు పూర్తికాక పోవడం,దానిపై ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం కనబడుతుందని,నిర్మాణ పనులు నత్తనడకన నడవడం వల్లే సరైన టైముకు కాలేకపోతుందని, తొందరలోనే ప్రజలకు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొస్తామని ప్రారంభించే ముందు చెప్పిన ప్రజా ప్రతినిధులు,ఇచ్చిన మాటను నిలుపుకోలేకపోయారని, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక చాలామంది ప్రైవేటు హాస్పటల్ ను సంప్రదిస్తున్నారని,ప్రైవేటు హాస్పిటల్ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయని,ప్రభుత్వ హాస్పిటల్లో ప్రజలకు సరిపడ సౌకర్యాలు ఉ ంటే ప్రైవేటు హాస్పిటల్ కు వెళ్లాల్సిన అవసరం ఉండకపోయేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వంద పడకల ఆసుపత్రి నిర్మాణం పట్ల దృష్టి సారించాలని, వెంటనే పనులు పూర్తిచేసి వైద్య సౌకర్యాలు ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్ఎఫ్ఐ నేత డిమాండ్ చేశారు.

# కథలాపూర్ మాస్ట్రో ప్లే కిడ్జి స్కూల్లో ఆషాఢ మాసం బోనాల సంబరాలు



**కథలాపూర్, నేటిధాత్రి:**
ఆషాడ మాసం బోనాలను పుర స్కరించుకుని మా మాస్ట్రో కిడ్జీ ప్లే స్కూల్ ఆవరణలో చిన్నారుల బోనాల ప్రదర్శన కనుల పండగ నిర్వహించడం జరిగింది ఈ కార్య క్రమం లో విద్యార్థులు పాఠశాల సిబ్బంది కరస్పాండెంట్ ఆకుల రాజేష్ ఆకుల రంజిత్ తదితరులు ఈ కార్యక్రమంలో చాలా ఆనందం వ్యక్తం చేశారు కార్యక్రమంలో విద్యార్థుల సంబరాలు మిన్నంటాయి



# నియామకాల కోసమే తెలంగాణ పోరాటం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి



వచ్చిన మూడు నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది. నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నాయన్నారు.
నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చిలోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్సిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్సిటీలను పరిశీలించి.. స్కిల్ వర్సిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్ ÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

# రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

- సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు
- కకష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు
- అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం
- తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి
- వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సీఎం రేవంత్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు చెప్పారు. ఎన్నికలు, ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి.. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఇకపోతే




జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటట్‌ఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం రీ డిజైన్

## మేడిగడ్డ కేసీఆర్ హయాంలోనే కూలింది : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**న్యూఢిల్లీ,నేటిదాత్రి:**
కేసీఆర్ అధికారంలో ఉండగానే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రపంచమంతా ఈ వింత చూసిందని అన్నారు. విమర్శలు వచ్చినా దానిని పక్కన పెట్టారని మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ మీటింగ్ కు హాజరైన ఉత్తమ్.. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చర్చించామని చెప్పారు. సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు ఉంటాయన్నారు. ఎన్డీఎస్ ఏలో కాళేశ్వరంపై చర్చించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లు లేవనే కారణంతో మేడిగడ్డ దగ్గర కట్టారన్నారు ఉత్తమ్. తుమ్మిడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే ఇంకోలా ఉండేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను ప్రతిపాదించిందన్న



ఉత్తమ్.. కమీషన్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం నిర్మించింది..అందుకోసం హై క్లాస్ లోన్స్ తీసుకొచ్చారని తెలిపారు. కాళేశ్వరం కట్టింది కమిషన్ల కోసమేనని మొదటి నుంచి చెబుతున్నామన్నారు. కాలేశ్వరంతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయ్యిందన్నారు. ఏటా 10 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని చెప్పారు. ఆ ప్రాజెక్టు కింద కొత్త ఆయకట్టు లక్ష ఎకరాలు కూడా రాలేదన్నారు ఉత్తమ్.

# 25న తెలంగాణ బడ్జెట్.. ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్ష

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
ఈ నెల 23 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాలకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు లేవనెత్తే అన్ని ప్రశ్నలకు త్వరితగతిన పూర్తి సమాచరంతో సమాధానాలు పంపాలని ఆమె అధికారులను ఆదేశించారు. బడ్జెట్ సెషన్‌లో సమన్వయ లోపం గ్యాప్ లేకుండా చూసేందుకు సీనియర్ అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని సీఎస్ ఆదేశించారు.
రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 25న ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు తెలిపారు. తదుపరి రోజుల్లో వివిధ శాఖల డిమాండ్లపై చర్చ జరగనుంది. నోట్ ఆన్ డిమాండ్ రూపొందించి బడ్జెట్‌ను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక



ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు, ముఖ్య కార్యదర్శులు సందీప్‌కుమార్ సుల్తానియా, నవీన్ మిట్టల్, శైలజా రామయ్యర్, కార్యదర్శులు రఘునందన్‌రావు, బుద్ధ ప్రకాష్ జ్యోతి, వి కరుణ, లోకేష్ కుమార్, సిఐపిఆర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు శాసనసభ ప్రారంభం కానుంది. సభ ప్రారంభమైన వెంటనే ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగం చేయనున్నారు. ఇక మండలి సమావేశాలు 24వ తేదీన ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబంధించి అసెంబ్లీ సెక్రటరీ ప్రకటన విడుదల చేశారు.

# ప్రముఖ కవి జయరాజ్‌కు గుండెపోటు

- నిమ్స్ దవాఖానకు తరలించిన కుటుంబ సభ్యులు
- వైద్యుల పర్యవేక్షణలో జయరాజ్‌కు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
ప్రముఖ కవి, పాటల రచయిత, గాయకుడు జయరాజ్ గుండెపోటుకు గురయ్యారు. శనివారం ఉదయం ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు నిమ్స్ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని చెప్పారు. కాగా, సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో ఆయన చేసిన కృషికిగాను తెలంగాణ ప్రభుత్వం 2023లో కాళోజీ నారాయణ రావు అవార్డును అందించిన విషయం తెలిసిందే.
మహబూబాబాద్ జిల్లాకు చెందిన జయరాజ్ చిన్నప్పటి నుంచి ఎన్నో కష్టాలను అనుభవించి కవిగా పేరు తెచ్చుకున్నారు. మహబూబాబాద్ మండలం గుమ్మనూర్ లో గోడిశాల చెన్నమ్మ, గొడిశాల కిష్టయ్య దంపతులకు జన్మించారు జయరాజ్. పేద దళిత కుటుంబానికి చెందిన జయరాజ్ వివక్షత లేని సమ సమాజం కోసం తన సాహిత్యాన్ని సృజించారు. పేద దళితకుటుంబానికి చెందిన జయరాజ్ వివక్షలేని సమాజం కోసం కృషి చేశారు. బుద్ధుడి బోధనల ప్రభావం ఆయనపై చాలానే ఉంది. అంబేద్కర్ రచనలతో స్ఫూర్తి పొందారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పల్లెల్లో తిరుగుతూ తన ఆటపాటల ద్వారా ప్రజల్లో ఉద్యమ భావజాలాన్ని రగిలించారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రాశారు. మనిషికీ, ప్రకృతికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పల్లె పల్లెనా తిరుగుతూ.. తన ఆట పాట గానం ద్వారా ప్రజల్లో తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ భావజాలాన్ని రగిలించిన ప్రజా కవిగా జయరాజు కృషి చేశారు. ప్రకృతి గొప్పతనాన్ని వర్ణిస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం పలు పాటలు రచించారు. మనిషికీ ప్రకృతికీ ఉన్న అవినాభావ సంబంధాన్ని తన సాహిత్యం ద్వారా సున్నితంగా విశ్లేషించారు. ఈ మేరకు వారు ముద్రించిన పలు పుస్తకాలు ప్రజాదరణ పొందాయి.

**పాటలు..**
తెలంగాణ బతుకు ఛిద్రమైన జాడను తన పాటల్లో పట్టి చూపించిండు. ప్రజల గుండెల్లో చిరకాలం యాదికుండే పాటలు రాసిన జానపద గాయకుడు విప్లవోద్యమంలో అనేక పాటలకు ప్రాణం పోసిండు. పోరాడకుంటే బతుకు మారదని, తన పాటలు, రచనల ద్వారా ప్రజలకు దోపిడి మర్మాన్ని విప్పి చెప్పిండు. జయరాజు పాటలు ప్రజలను ఉద్యమ బాటలో నడిపిస్తయి. జోలాలీ పాటవింటే వందకోట్ల భారతీయుల కన్నీటి కథ మన కండ్లముందు ఉంటది. తన స్నేహితుడు చేరాల కనుమూసినపుడు ' నిన్నెట్టా మరిచిపోదును చేరాల..' అన్న పాట ఆయన కలం నుంచి పట్టిన తొలి పల్లవి. కాచినపల్లి ఎన్‌కౌంటర్ పై రాసిన పాట ప్రతి హృదయాన్ని కదిలించింది. ఆకలి, పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, పాలకుల పీడనవంటి దీర్ఘకాలిక సమస్యలను పాటగట్టి జనాన్ని పోరుబాట పట్టిచ్చిండు.

**సినిమాలకు కూడా..**
అడవిలో అన్న సినిమాకు హైలెట్‌గా నిలిచిన 'వందనాలమ్మ పాట' జయరాజ్ కలం నుంచి వచ్చిందే. దండోరా సినిమాలోని కొండల్లో కోయిల పాటలు పాడాలి అనే పాటను జయరాజ్ రాశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

- ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను హాజరు పర్చండి
- నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు. దీంతో ప్రభాకర్ రావు ఆచూకీ కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీసులు జారీ చేశారు. లుక్ అవుట్ నోటీసులకు స్పందన లేకపోవడంతో.. రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. మరోవైపు ఈ కేసులో ప్రణీత్ రావు ఏ2గా, తిరుపతన్న ఏ3గా, భుజంగరావు ఏ4గా, రాధాకిషన్ రావు ఏ5గా ఉన్నారు. ఈ నలుగురు ఇటీవల దాఖలు చేసిన మ్యాండేటరీ బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి క్రిమినల్ కోర్టు తిరస్కరించిన విషయం తెలిసిందే. లాగే ఈ కేసులో అరెస్ట్ అయి చంచల్‌గూడ జైలులో ఉన్న టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు అయ్యింది. నాంపల్లి కోర్టులో పీటీ వారెంట్‌పై పోలీసులు రిమాండ్ చేశారు. యజమానిని కిడ్నాప్ చేసి క్రియా హెల్త్ కేర్ సంస్థలో కోట్ల విలువైన షేర్లను నలుగురు డైరెక్టర్ల మీదకు బలవంతంగా బదిలీ చేయించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు చెన్నుపాటి వేణుమాధవ్ ఫిర్యాదుతో కేసు నమోదు అయ్యింది. ఈ క్రమంలో రాధాకిషన్‌రావుతో పాటు మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు సహా చంద్రశేఖర్, కృష్ణ, గోపాల్, రాజ్, రవి, బాలాజీలపై కేసు నమోదు అయ్యింది. ప్రస్తుతం పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు లుక్ అవుట్ నోటీస్ జారీ చేశారు.

# నేడు ఢిల్లీకి సీఎం రేవంత్



**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నం హైదరాబాద్ నుంచి రేంవత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

# విద్యార్థుల శ్రేయస్సు కోసం పోరాడుతాం

**వరంగల్,నేటిధాత్రి:**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హన్మకొండ శాఖ ఆధ్వర్యంలో బాలసముద్రంలోని ఏబీవీపీ కార్యాలయంలో వరంగల్ మహానగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు శ్యామ్ , వరంగల్ విభాగ్ సంఘటన కార్యదర్శి కుంట హర్షవర్ధన్ ౧ మరియు జిల్లా కన్వీనర్ సుజిత్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పెరుగు శ్యామ్ మాట్లాడుతూ 76 సంవత్సరాల నుంచి నిరంతరం విద్యారంగ సమస్యలతో పాటు జాతీయ పునర్నిర్మాణం కోసం పనిచేసే విద్యార్థి పరిషత్ విద్యార్థులకు జాతి భావజాలం నేర్పితు ముందుకు వెళ్లే ఏకైక సంస్థ ఏబీవీపీ అని 16 ఆయమాలతో విద్యార్థులకు నైపుణ్యం పెంచుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం మరియు సమాజం పట్ల బాధ్యతగా ఉండడం నేర్పుతూ అనునిత్యం విద్యార్థి ఉద్యమాలతో సమస్యలు పరిష్కరించడానికి ప్రయత్నిస్తూ ఉండే ఏబీవీపీ ఎంతో మంది కార్యకర్తలు దేశం కోసం ప్రాణం



త్యాగం చేసిన ఏకైక సంఘం ఏబీవీపీ అని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా అనంతరం నూతన నగర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన నగర అధ్యక్షులు గా సంపత్ , నగర కార్యదర్శి గా తాళ్లపల్లి అరుణ్ నీ ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో పూర్వ నగర అధ్యక్షులు కొత్తపల్లి సుధాకర్ గారు మరియు హన్మకొండ జిల్లా కన్వీనర్ ఆరేపల్లి సుజిత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.





# నిరుద్యోగులపై రేవంత్ ప్రభుత్వం కక్ష



- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- మా ఎమ్మెల్యేలు బెదిరించి చేర్చుకుంటున్నారు
- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడు జరుగుతోంది
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కేటీఆర్ బృందం

**హైదరాబాద్,నేటిధాత్రి:**

మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజాస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు. ప్రజాప్రతినిధుల గౌరవానికి భంగం వాటిల్లకుండా చూస్తానని చెప్పారు. భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని గవర్నర్ చెప్పారు. ఇక్కడితో ఆగకుండా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉండే పెద్దలను కలిసి కాంగ్రెస్ పార్టీ నిర్వాకాన్ని వివరిస్తాం. రాష్ట్రపతిని కూడా కలిసి చెబుతాం. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకునే వరకు, గ్రూప్-2, 3 పోస్టులు పెంచేదాకా, నిరుద్యోగులకు న్యాయం జరిగేదాకా ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, నిరుద్యోగులకు అండగా ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని, కాలె వెంకటేశ్,గంగుల కమలాకర్, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ తదితరులు కెటిఆర్ వెంట ఉన్నారు.

# కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం

- నిండు కుండలా మేడిగడ్డ బ్యారేజీ'
- కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డనే సాక్ష్యం : కేటీఆర్



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**

కాళేశ్వరం ప్రాజెక్టు గొప్పతనానికి మేడిగడ్డ బ్యారేజీనే సాక్ష్యమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగుల సమస్యలపై వినతిపత్రం అందించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడిన అనంతరం మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఉన్న ప్రస్తుత పరిస్థితిపై జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు ఈ విధంగా బదులిచ్చారు. మేడిగడ్డ కొట్టుకు పోయిందని.. కాళేశ్వరంలో లక్ష కోట్లు గంగ పాలైందని చెప్పి చిల్లర మాటలు మాట్లాడిన కాంగ్రెస్ పార్టీ ఇవాళ సిగ్గుతో తల దించుకోక తప్పదు. మేము మొదటి నుండి ఒక్కటే చెప్పినం.. అక్కడ జరిగింది చిన్న విషయమే పెద్దది కాదని చెప్పాము. ఈ రోజు ప్రాణహిత, గోదావరి నుంచి వరద నీరు వచ్చిన కూడా తట్టుకొని మేడిగడ్డ నిలబడటమే కాళేశ్వరం ప్రాజెక్ట్ యొక్క గొప్పతనానికి సాక్ష్యమని చెప్పక తప్పదు. మేడిగడ్డను త్వరలో సందర్శిస్తాం.. విజువల్స్ తీసుకు వచ్చి ప్రజలకు వివరంగా చెప్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

బీఆర్ఎస్ ఎక్స్ అఫీషియల్ హ్యాండిల్‌లో 'కాంగ్రెస్ కుట్రలను తట్టుకొని నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టు.. నిండు కుండలా మేడిగడ్డ బ్యారేజీ' అంటూ ప్రాజెక్టుకు పోటెత్తిన వరద వీడియోను పోస్టు చేసిన సంగతి తెలిసిందే. 'మేడిగడ్డ బ్యారేజీ మొత్తం కుంగిపోయింది. కాళేశ్వరం కొట్టుకుపోయింది అని కాంగ్రెస్ పార్టీ, వందల కొద్దీ యూట్యూబ్ చానెళ్లు నెలల పాటు దుష్ప్రచారం చేసినా.. వాళ్ల కుళ్లు, కుతంత్రాలను కడిగేస్తూ లక్షల క్యూసెకుల వరద నీరు నేడు మేడిగడ్డ వద్ద ప్రవహిస్తున్నది. తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేని సన్నాసులు ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు జీవధార. కేసీఆర్‌పై, కాళేశ్వరం మీద బురదజల్లే ప్రయత్నం ఎవరు చేసినా చరిత్ర హీనులుగా మిగిలిపోవడం ఖాయం. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ నిన్న పోస్టు చేశారు.

# నిరుద్యోగ భృతిపై మోసం

- జాబ్ క్యాలెండర్ ఊసే లేదు
- యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్,నేటిధాత్రి:**



నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుంటోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# పాఠశాలల పనివేళల్లో మార్పులు

ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్

**హైదరాబాద్,నేటిధాత్రి:**



తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

# ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదు

పోలీస్ రాజ్యంగా మారిన తెలంగాణ : ఈటెల రాజేందర్ విమర్శలు

**హైదరాబాద్,నేటిధాత్రి:**



కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో కంటే.. రేవంత్ ప్రభుత్వంలోనే పోలీసులు రెచ్చిపోతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మాత్రమే ఓటర్లు కాదు.. ప్రజలే మళ్లీ ఓట్లు వేయాలని రేవంత్ గుర్తుంచుకోవాలని అన్నారు. నిరుద్యోగుల సమస్యలపై శనివారం బీజేవైఎం మహాధర్నా చేపట్టింది. ఈ మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఐదేళ్ల తర్వాత ప్రజల దగ్గరకు రావాలని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రేవంత్‌కు వందేళ్ల కోసం ప్రజలు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. భేషజాలకు పోకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ ఇచ్చిన హామీలనే నిరుద్యోగులు అడుగుతున్నారని గుర్తుచేశారు. అమలు చేసే దమ్ముంటేనే ఎన్నికల్లో హామీలు ఇవ్వాలని చెప్పారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అంతిమ నిర్ణేతలని రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలని అన్నారు. గ్రూప్ – వన్‌లో 1:100 ప్రకటించాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఇంట్లో ఇబ్బంది లేకపోవచ్చు కానీ నిరుద్యోగులది ఇల్లు గడవని పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాళ్ల కిందకి నీళ్లు వస్తే.. రేవంత్ రెడ్డికి తెలుస్తుందని చెప్పారు. రేవంత్ చేసే మంచి, చెడు ఏంటో నిరుద్యోగులు లెక్క కడుతున్నారని ఈటల రాజేందర్ ధ్వజమెత్తారు.

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు



- అత్యతంత సుందరగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సీసీ కెమెరాల ఏర్పాటు.. పటిష్ట బందోబస్తు

**హైదరాబాద్,నేటిధాత్రి:**

ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు. తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మి పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ – 99592 26147, జేబీఎస్ – 99592 26143, ఎంజీబీఎస్ – 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు. సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# కరెంట్ కోతల ఆందోళనలుచూసి ఎన్నాళ్లయ్యింది




**హైదరాబాద్,నేటిధాత్రి:**

తెలంగాణ వ్యాప్తంగా కరెంట్ కోతలు కొనసాగుతూనే ఉన్నాయని, ప్రతి రోజు, ప్రతి గంట.. రాష్ట్రంలో ఏదో ఒక ప్రాంతంలో కరెంట్ కోతలు ఉంటున్నాయని బిఆర్ఎస్ విమర్శిస్తోంది. కరెంట్ కోతలు నిరంతరం విధిస్తుండడంతో అటు అన్నదాతలు, ఇటు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. రైతులు సబ్ స్టేషన్లను ముట్టడిస్తూ తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. కరెంట్ కోతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణలో కరెంట్ కోసం అన్నదాతల నిరసనలు చూసి యుగాలు అయిందని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది మార్పు మహత్యం అని ఆయన విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా తిమ్మాజిపేట మండలం చేగుంట గ్రామంలో గత కొద్ది రోజుల నుంచి కరెంట్ కోతలు ఉన్నాయి. కరెంట్ కోతల కారణంగా వ్యవసాయ పనులు చేసుకోలేకపోతున్నామని నిరసన వ్యక్తం చేస్తూ నిన్న సబ్‌స్టేషన్‌కు తాళం వేశారు రైతులు. కరెంట్ సరిగా లేకపోవడం కారణంగా గ్రామంలో కూడా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులు మండిపడ్డారు. రైతుల ధర్నాకు సంబంధించిన దృశ్యాలను కేటీఆర్ తన ట్వీట్‌కు ట్యాగ్ చేశారు.

# ముద్దాయిని తీసుకొచ్చి ముఖ్యమంత్రిని చేశారు

సీఎం రేవంత్ రెడ్డిపై బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు..

**హైదరాబాద్,నేటిధాత్రి:**



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ బహిష్కృత నేత బక్క జడ్సన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ యూట్యూబ్ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జడ్సన్ మాట్లాడుతూ.. కాలేజీల దగ్గర నిలబడి కాలేజీ ఆడపిల్లలకు లైటింగ్ కొట్టే వాడు సీఎం అయిండని పేర్కొన్నారు. 34 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి పని చేసిన నేను ఇవాళ కాంగ్రెస్ పార్టీలో లేనందుకు సంతోష పడుతున్నానని తెలిపారు.

నేను కాంగ్రెస్ పార్టీ సభ్యుడిని కాదు.. కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీలో సభ్యుడిని. గాంధీ ఆశ్రమంలో చరా? చుట్టడం నేర్చుకున్నవాడిని. నాది చరా? బ్యాచ్. కాంగ్రెస్ అధిష్టానంతో ఇంటర్నల్‌గా వర్క్ చేసిన వ్యక్తిని. దేశాభివృద్ధి గురించి మాట్లాడే కాంగ్రెస్ నేతలు.. రెడ్ హ్యాండ్‌గా దొరికిన ముద్దాయిని తీసుకొచ్చి ముఖ్యమంత్రిని చేశారు. వీళ్లకేం ఖర్మ పట్టిందని బాధపడ్డాను. సర్లె టైం బాగాలేక సీఎంను చేశారనుకుందాం.. ముఖ్యమంత్రి వ్యవహారశైలి కుక్క తోక వంక మాదిరిగా ఉంది. కాంగ్రెస్ పార్టీని చూస్తుంటే జాలి వేస్తోంది. ఆ పార్టీలో ఇవాళ నేను సభ్యుడిగా లేనందుకు గర్వపడుతున్నాను. ఒక వేళ సభ్యుడిగా ఉంటే.. ఇవాళ నేను ఒక విలన్‌ను అయిపోయేవాడిని. ఒరిజినల్ కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను చంపేశారు. జీవితకాలంలో కాంగ్రెస్ పార్టీలోకి పోవద్దనే ఆలోచనకు వచ్చాను అని బక్క జడ్సన్ స్పష్టం చేశారు.

# మహా మండలానికి "జల ఇబ్బందులు", ఆగనంటున్న వర్షం



కాళేశ్వరం వద్ద మెట్ల వరకు చేరిన గోదావరి



భారీ వరద నీటితో" జల కళతో" గా మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్



పలిమెల మండలంలో పర్యటిస్తున్న కలెక్టర్ ఎస్పీలు



మండల కేంద్రంలో కూలిపోయిన చేనేత కార్మికుల ఇల్లు



కాళేశ్వరం గ్రామంలో కూలిన ఇల్లు

- మండలంలో ఇప్పటికే కూలిన ఇండ్ల గోడలు,
- గోదావరి పరివాహక గ్రామాల్లో ఇండ్లల్లోకి చేరిన నీరు, చిన్న మోటార్లతో నీటిని బయటికి తరలిస్తూ అనేక ఇబ్బందులు.
- పంకేన గోదావరి వద్ద పాయతో రెండు రోజులుగా గొర్ల కాపరులకు ఇబ్బందులు, మరికొందరు అవతల వైపు చిక్కుకున్నట్లు సమాచారం.
- కాళేశ్వరం మెట్ల వద్దకు గోదావరి, వరద నీటితో కళకళలాడుతున్న మేడిగడ్డ.
- గోదావరి పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ ఎస్పీలు.
- పాఠశాలలకు సెలవు ఇవ్వాల్సిందే, రవాణాల్ అనేక ఇబ్బందులు, పునరావస కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం.

**మహాదేవపూర్, నేటిధాత్రి:**

మహాదేవపూర్ ఉమ్మడి మండలం లో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉమ్మడి మండలంలోని అనేక గ్రామాల్లో జల ఇబ్బందులు పడక తప్పడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు ఒకవైపు అయితే జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలం తో పాటు జిల్లాలోని కొన్ని మండలాల్లో వర్షపాతం ఎక్కువగా నమోదు కావడం జరుగుతుంది, గత నాలుగు రోజుల్లో ఉమ్మడి మహాదేవపూర్ మండలంలో జిల్లాలోని ఎక్కువ మోతాదులో వర్షపాతం నమోదు కావడం జరిగింది. శుక్ర శనివారం రెండు రోజులపాటు 21.8.2.4 ఉమ్మడి మండలంలో వర్షపాతం నమోదు కావడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 20084.6 మిల్లీమీటర్ల వర్షం కురవడం జరిగింది. ఉమ్మడి మండలంలో భారీగా వర్షపాతం నమోదు కావడంతో మరోవైపు గోదావరి మేడిగడ్డ ప్రాజెక్ట్ కలిగి ఉండడం, మండలంలో పెద్ద సంఖ్యలో వాగులు చెరువులు ఉండి వర్షాలకు వరదనీరు పెద్ద సంఖ్యలో చెరువుల్లో వాగుల్లో చేరడం ఉమ్మడి మండల ప్రజలకు జల ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు.

గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మహాదేవపూర్ మండల కేంద్రంలోని చేనేత కార్మికుడు గొర్రె రాకేష్, ఇంటి గోడ తోపాటు పై కప్పు కూలిపోవడం జరిగింది, అలాగే మండలంలోని కాళేశ్వరం గ్రామంలోని ఇప్పల బోర్ కాలనీ నివాసుడు గంప గౌరయ్య ఇంటి గోడతోపాటు పైకప్పు కూలిపోవడం జరిగింది. పరిమళ మండలంలోని బూర్గుడెం గ్రామంలోని మాడే సమ్మయ్య గోడతోపాటు పైకప్పు కూలిపోయిన సంఘటనలు ఇప్పటికీ చోటుచేసుకున్నాయి. ఉమ్మడి మండలంలోని అనేక గ్రామాల్లో గోడలు మరియు ఇండ్లు కూలిపోయిన సంఘటనలు చోటు చేసుకున్నాయని తెలుస్తుంది.

మరోవైపు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు గోదావరి పరివాహక గ్రామాలు పలుగుల మద్దులపల్లి కుంట్లం, అటవీ ప్రాంతాలైనటువంటి నీలంపల్లి ముకునూరు మోదేడ్ పంకేన గ్రామాల్లో అనేక ఇండ్లలో జడ తెరపకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు నిండిపోయి ఆయా గ్రామాల్లో ఇండ్ల లోపలి వరకు నీళ్లు రావడంతో చిన్న మోటార్ల సహాయంతో నీటిని బయటికి తరలిస్తూ గత రెండు రోజుల నుండి నిద్రించకుండా కాపలా కాస్తున్నట్లు సమాచారం.

ఉమ్మడి మండలంలోని పంపిన గ్రామ శివారులో పంపిన వాగుకు ఆనుకొని ఉన్న' వండ్' భూముల్లో గోదావరి పాయ రావడంతో గత మూడు రోజుల క్రింద పశువుల కాపరులు తమ పశువులు తీసుకొని వెళ్లిన అనంతరం భారీ వర్షాలు కురవడంతో అంబట్పల్లి రాపల్లి కోట పంపిన గ్రామాలకు చెందిన పశువుల కాపరులు తమ పశువులతో పాటు మహారాష్ట్ర ఆసరాలి సమీపంలో చిక్కుక పోయి ఉన్నట్లు సమాచారం. శుక్రవారం మరియు శనివారం తెల్లవారుజామున వర్ష ప్రభావం తగ్గడంతో గోదావరి పాయ కాస్త ప్రభావం తగ్గడంతో కొన్ని పశువుల కాపరులు తమ పశువులను తీసుకొని పంకేన గ్రామానికి చేరినట్లు, అలాగే మరో సుమారు 60 నుండి 100 గొర్లతో పాటు మరికొన్ని కాపరులు అక్కడే ఉన్నట్లు సమాచారం.

మండలంలోని త్రివేణి సంగమం వద్ద భారీగా కురుస్తున్న వర్షాలతో గోదావరి నది 8.9 మిల్లీమీటర్ల నీటి ప్రవాహంతో పయనిస్తూ కాళేశ్వరం వద్ద ఉన్నటువంటి మెట్ల వద్దకు గోదావరి నీరు చేరడం జరిగింది. ఇదే క్రమంలో వర్షాలు కొనసాగితే గోదావరి కాళేశ్వరం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల వరకు వచ్చే సూచనలు కనబడుతున్నాయి. మండలంలో నిర్మించబడి ఉన్న మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ భారీగా వరద నీరుతో కళకళలాడుతుంది. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న క్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు బ్యారేజ్కు ఉన్న 85 గేట్లను తెరిచి వేయడం జరిగింది. శనివారం మూడు గంటల సమయానికి మేడిగడ్డ బ్యారేజ్ 16. 17 టీఎంసీల నిలువ సామర్థ్యం ఉండగా 93. మిల్లీమీటర్ల మీరు గ్యారేజ్ లో నిల్వ ఉంది. విడిగడ్డ బ్యారేజ్ లో నీటి ప్రవాహం మూడు లక్షల డెబ్బై మూడు వేల వరద నీరును ప్రవహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

ప్రస్తుతం ఉమ్మడి మండలంలో భారీ వర్షాల కారణంగా చెరువులు కుంటలు చెక్ డ్యాములు వరద నీరు పొంగి పొర్లుతున్న క్రమంలో రాకపోకలకు అనేక ఇబ్బందులు ఉమ్మడి మండల ప్రజలు ప్రస్తుతం ఎదుర్కొంటున్నారు. భారీ వర్షాలకు ఇండ్లకే పరిమితమైన ప్రజలు వర్షాల కారణంగా ఎప్పుడు ఏమవుతుందోనని బంధువులకు గురై పరిస్థితి కనబడుతుంది. పాఠశాలల విషయానికొస్తే అనేక పాఠశాలలు అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా మరమ్మత్తు పనులు నేటికీ పూర్తిగా కపోవడం అనేక పాఠశాలలు శిథిలావస్థలో ఉండి వర్షానికి భవనాలు కురుస్తూ తరగతి గదుల్లో వర్షపు నీరు రావడం జరుగుతుంది. ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు పాఠశాలకు వచ్చి క్రమంలో అనేక ఇబ్బందులు ఎదురుకోవడం జరుగుతుంది. రవాణా మరియు భవనాల్లో వర్షపు నీరు రావడం లాంటి సమస్యలను దృష్టిలో పెట్టుకొని పాఠశాలలకు సెలవు దినాలు ప్రకటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికే ఉమ్మడి మండలంలో భారీగా వర్షపాతం నమోదు కావడం గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ ముందస్తు చర్యల్లో భాగంగా గతంలో గులాబ్ తుఫాన్ ప్రభావంతో అనేక గ్రామాలు ఇబ్బందులు పడక తప్పలేదు. వాటిని దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా అంబటిపల్లి మహాదేవపూర్ కాళేశ్వరం గ్రామాల్లో పునరావస కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

# పాఠశాలలోకి నీరు పట్టించుకోని అధికారులు

- అస్తవ్యస్తమైన పాఠశాల నిర్మాణం కాంట్రాక్టర్ లోపం అంటున్న తల్లిదండ్రులు
- ఎటువంటి సౌకర్యాలు లేనిపేట బీసీ కాలనీ విద్యార్థు లు,
- వసతులు కల్పించాలని తల్లిదండ్రుల వినతి.



**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**

చిన్న వానలకే పాఠశాలలోకి వరదలుగా నీరు వచ్చి చేయడం విద్యార్థులు ఉపాధ్యాయులు నీళ్ల పక్కన కూర్చొని చదువు చెప్పడం చదువుకోవడం విచిత్రమైన ఈ సంఘటన రామాయంపేట పట్టణంలోని బీసీ కాలనీలో వెలుగులోకి వచ్చింది పాఠశాల గతం నుంచి కూడా వానాలకు నీరు రావడం ఇబ్బందులుగా ఉన్న అధికారులు తనికెళ్ళకొచ్చినప్పుడు విద్యార్థులను ఉపాధ్యాయులను తనిఖీలు చేయడమే కానీ వస్తువులు ఎలా ఉన్నాయి పరిసరాలు ఎలా ఉన్నాయి కనీసం విద్యార్థులకు మరుగుదొడ్లు మూత్రశాలలు గురించి అడుగు అడిగిన నాథుడే లేడని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు మధ్యాహ్న భోజనం పథకం ప్రకారం వాన నీటిలో నిలబడి భోజనం చేస్తున్నారు పిల్లలని తల్లిదండ్రులు తెలుపుతున్నారు. మరుగుదొడ్డిలకు సౌకర్యం లేకపోవడంతో పిల్లలకు బహిర్భూమి వెళ్ళవలసి వచ్చినప్పుడు ఇండ్లలోకి వస్తున్నారని తల్లిదండ్రులు అంటున్నారు ఈ పరిస్థితుల మధ్య కాంట్రాక్టర్ నిర్మాణ లోపం వల్ల ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వీరిపై వెంటనే చర్యలు తీసుకొని అధికారులు సౌకర్యాలు కల్పించాలని తల్లిదండ్రులు గట్టిగా కోరుతున్నారు.

# బాలికను డెంగ్యూ నుండి విముక్తి చేసిన డాక్టర్

- లక్షల్లో ప్లేట్ లెస్ తగ్గి అవస్థలు ఉన్న ప్లేట్లెట్స్ ను పెంచి చికిత్స అందించిన డాక్టర్ ప్రదీప్ రావు,
- పది రోజుల్లో డిశ్చార్జ్ చేసి తండవాసుల అభినందనలు అందుకున్నాడు


**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**



ఈరోజుల్లో డెంగ్యూ వ్యాధి బారినపడి సెలబ్రెటీలు కొంతమంది డాక్టర్లు కూడా దాని నుండి బయటపడక కథ ముగించిన సంఘటనలు మనకు ఎన్నో కనిపిస్తున్నాయి కార్పొరేట్ హాస్పిటల్లో ప్లేట్స్ లెస్ కారణంతో లక్షల్లో ఫీజులు తీసుకొని చివరకు బొప్పడి పండు పొప్పెడి ఆకుల రసాన్ని తాగించిన సంఘటనలు అనేక కార్పొరేట్ హాస్పిటల్ లో అడ్మిట్ అయిన రోగులకు గాని వారి బంధువులకు గాని అనుభవంతో తెలిసిందే కానీ దానికి భిన్నంగా రామాయంపేట రాజారాజేశ్వరి పిల్లల హాస్పటల్లో డాక్టర్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో కాట్రాల లంబాడి తండ చెందిన పల్లవి 8 సంవత్సరాలు డెంగ్యూ వ్యాధితో ప్లేట్లెట్స్ పడిపోవడంతో హాస్పిటల్లో గత పది రోజులుగా అడ్మిట్ చేసి తల్లిదండ్రులు బంధువులు ఆవేదన చెందుతున్న వారికి ధైర్యం చెబుతూ మామూలు ఆస్పత్రిలోనే ఆ పాపకు పది రోజుల్లో సంపూర్ణ ఆరోగ్యవంతురాలుగా ప్లేట్లెట్స్ పెంచి డిశ్చార్జ్ చేశాడు డాక్టర్ ప్రదీప్ రావు అతి తక్కువ ఖర్చుతో ఓపికతో ఆయన చేసిన చికిత్సతో సంతృప్తి చెంది సంతోషంతో తాండవాసులు అతనికి అభినందనలు తెలియజేశారు

# తెలంగాణ జిల్లాలో బిగ్ అలర్ట్ భారీ నుంచి అతిభారీ వర్షాలు

**మంచిర్యాల, నేటిధాత్రి:**



తెలంగాణలో పలు జిల్లాల్లో నేటి నుంచి రేపటి వరకు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంచిర్యాల, ఆసిఫాబాద్, జగిత్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# జిల్లా ఎస్.పి గిరిధర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బి.ఆర్.ఎస్ నాయకులు

**వనపర్తి నేటిధాత్రి:**



వనపర్తి జిల్లా ఎస్.పి ఆర్ గిరిధర్ ను మర్యాదపూర్వకంగా బి.ఆర్.ఎస్ నేతలు కలసి పుష్పగుచ్ఛం ఇచ్చారు నూతన ఎస్.పి మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రత విషయంలో రాజకీయ నాయకులు,ప్రజలు సహకరించాలని కోరారు. ఎస్.పి ని కలసిన వారిలో జిల్లా బీ ఆర్ ఎస్ అధ్యక్షులు గట్టు యాదవ్,అధికార ప్రతినిధి వాకిటి.శ్రీధర్ ,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్, కౌన్సిలర్స్ పెండం నాగన్న యాదవ్,కంచె.రవి ,మాజీ కౌన్సిలర్. ఉంగ్లం. తిరుమల్ నాయకులు స్టార్.రహీమ్,తోట.శ్రీను ఉన్నారు.

# అంగన్వాడి ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**చిట్యాల, నేటిధాత్రి:**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఆరు గురుఅంగన్వాడీ టీచర్స్ కలిసి అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రామును నాలుగవ కేంద్రంలో జరిపించడం జరిగింది, ఈ కార్యక్రమానికి జయప్రద సూపర్వైజర్ హాజరై ప్రోగ్రాం యొక్క ఉద్దేశము మహిళా శిశు సంక్షేమ శాఖ మినిస్టర్ ఆదేశానుసారము జిల్లా కలెక్టర్ సూచనల మేరకు 15వ తేదీ నుండి 20వ తేదీ వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో జరుపుకొని ఆఖరి రోజు చిట్యాల లో జరుపుకోవడం జరిగింది, ముఖ్యంగా రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రముకు పంపించడం ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను ప్రైమరీస్కూల్లో చేర్పించడం ప్రతిరోజు 9 అంశాలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను కేంద్రాలలో అందించడం ప్రతినెల పిల్లల బరువు లోప పోషణను గుర్తించడం ప్రతిరోజు వేడివేడిగా రుచిగా పిల్లలకు భోజనం పెట్టడం ఆట పాట కథ సృజనాత్మకకార్యక్రమాల ద్వారా పిల్లలలో శారీరక మానసిక ఆలోచన శక్తి మేధాశక్తి కండరాల అభివృద్ధి పెంపొందించి నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగడానికి అంగన్వాడీ కేంద్రాలన్నీ పునాదిగా పని చేస్తున్నవి, హై స్కూల్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రఘుపతి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ పిల్లలందరినీ ప్రైవేట్ స్కూల్ కి పంపించడం వల్ల తల్లిదండ్రులకి డబ్బులతో పాటు సరియైన భోజనం ప్రైవేట్ స్కూల్లో అందక పిల్లలుఅనారోగ్యానికి గురి అవుతున్నారని ప్రభుత్వ పాఠశాలలకు పంపించినట్లయితే సమయానుకూలంగా అన్ని కార్యక్రమాలను చేయించివేడి భోజనాన్ని నాణ్యత గల విద్యను అందిస్తామని వివరించారు, ఈ కార్యక్రమంలో ముగ్గురు పిల్లల కుఅక్షర అభ్యాసము మరియు ఐదుగురు పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్స్ ఇచ్చి ప్రైమరీ స్కూల్లో చేర్పించడం జరిగింది. ర్యాలీ తీయడం జరిగింది ఈ కార్యక్రమంలో సంధ్యారాణి భాగ్యలక్ష్మి అరుణ భాగ్యమ్మ సుజాత మహిళలు పాల్గొన్నారు.

# రుణమాఫీతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్



**రామయంపేట (మెదక్), నేటిధాత్రి:** ఈరోజు రామయంపేట పట్టణ శాఖ బిజెపి ఆధ్వర్యంలో ప్రెస్మీట్ ఇవ్వడం జరిగింది ఏదైతే కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రెండు లక్షల రైతురుణం ఏకకాలంలో మాఫీ చేస్తా అని చెప్పిందో దానిని చేయకుండా ప్రభుత్వం విఫలమైంది ప్రజలను మోసం చేస్తు లక్ష రూపాయల వరకు మాఫీ చేసి అది కూడా కొంతమందికి మాఫీ కావడం లేదు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తా అని చెప్పి ఇప్పటివరకు రెండు రెండు గప్పాలు గడుస్తున్న ఇవ్వలేడు ఈ వర్షాకాలం భరోసా కూడా ఇవ్వకుండా ప్రజలను మోసం చేసి రుణమాఫీతో ప్రజలను మోసం చేస్తున్నాడు కావున దీని ప్రజలందరూ గమనిస్తున్నారు కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో కచ్చితంగా ప్రజలు బుద్ధి చెప్తారని కోరుకుంటున్నాము ఈ కార్యక్రమంలో రామయంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు దమ్మయ్యగారి భానుచందర్ ప్రధాన కార్యదర్శి అవినాష్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల శేఖర్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వేముల రమేష్ భూత్ అధ్యక్షులు భరత్ బాసం అనిల్ కృష్ణ సందీప్ తదితరులు పాల్గొన్నారు

# వరద జాగ్రత్తలు పాటించాలి

- పొదెం వీరయ్య చైర్మన్
- తెలంగాణ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అభివృద్ధి కార్పొరేషన్



**భద్రాచలం, నేటిధాత్రి:**

గోదావరి వరదలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా జిల్లా అధికార యంత్రాంగం వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య పేర్కొన్నారు. భద్రాచలం పట్టణంలోకి వరద నీరు రాకుండా కరకట్ట స్లూయిస్ లను పటిష్టంగా ఉంచాలని,మోటార్లు,ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం గోదారి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఆయా గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వివిధ టాబ్లెట్లను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ లను కూడా అయప్రాంతాల్లో ఉంచాలని పేర్కొన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా పశువులను గోదావరి దాటించవద్దని, మనుషులు కూడా వాగులు, వంకలు దాటవద్దని, చేపలు పట్టడానికి వెళ్లడం, ఈత కొట్టడం తదితర వాటిని ఆపివేయాలని, గోదావరి పొంగుతున్న నేపథ్యంలో తగు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంతటి పెద్ద వరదలు వచ్చినా, ప్రజలను అన్ని విధాల ఆదుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎవరు కూడా బయోందనులకు గురికావలసిన అవసరం లేదన్నారు

# కుంకుమ పువ్వును ఇలా వాడితే.. డాక్టర్ దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదు..!

కుంకుమపువ్వు ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన సుగంధ ద్రవ్యాల్లో ఒకటి. నిజానికి కుంకుమ పువ్వును క్రోకస్ సాటివస్ అనే మొక్క పువ్వు పుప్పొడి నుంచి సేకరిస్తారు. ఈ పుప్పొడి రేకులను ఎండబెట్టి కుంకుమ పువ్వుగా చేస్తారు. కుంకుమపువ్వును ఆంగ్లంలో సాఫ్రాన్ అంటారు. కుంకుమపువ్వును రకరకాల స్వీట్లను తయారు చేయడం వాడుతారు. ఆయుర్వేదం పరంగా కూడా దీన్ని తీసుకోవడం ద్వారా శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. కుంకుమపువ్వులో ఐరన్, కాల్షియం, మెగ్నీషియం, ఫాస్పరస్, థయామిన్, ఫోలేట్, విటమిన్ బి6, కాపర్ వంటి పోషకాలు లభిస్తాయి. కుంకుమ పువ్వు ఆయుర్వేదంలో ఒక అద్భుతమైన ఔషధ మూలిక. అనేక ఆరోగ్య సమస్యల నుండి బయటపడేందుకు కుంకుమపువ్వును తీసుకుంటారు. కుంకుమ పువ్వు వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలు

### నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది:

కుంకుమపువ్వులో ఒత్తిడిని తగ్గించే చాలా శక్తివంతమైన పదార్థాలు ఉన్నాయి, ఇవి మీ మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. మీరు బాగా ఎక్కువసేపు నిద్రపోవడానికి సహాయపడతాయి. మీకు నిద్రలేమి వంటి సమస్యలు ఉంటే, మీరు ప్రతిరోజూ కుంకుమపువ్వును తీసుకోవాలి. ఇది మీ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

### జీర్ణ సంబంధిత సమస్యల నుండి ఉపశమనం:

ఔషధ గుణాలు కలిగిన కుంకుమపువ్వును తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు నయమవుతాయి. గ్యాస్, అజీర్ణం ఆమ్లత్వం మొదలైన వాటి నుండి ఉపశమనం వంటిది. కాబట్టి రోజూ పాలతో కుంకుమపువ్వును తినండి.

### కుంకుమపువ్వు కంటి చూపును మెరుగుపరుస్తుంది:

కుంకుమపువ్వు కళ్లను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. వయసు పెరిగే కొద్దీ దృష్టిలోపం ఉన్నవారు కుంకుమపువ్వు తీసుకోవడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఇందులో క్రోసిన్ సఫ్రానల్ వంటి కెరోటినాయిడ్లు ఉన్నాయి, ఇవి కంటి చూపును మెరుగుపరచడంలో సహాయపడతాయి.

### జ్ఞాపకశక్తిని బలపరుస్తుంది:

ఆయుర్వేద వైద్య పద్ధతుల ప్రకారం, కుంకుమపువ్వు మానసిక శక్తిని పెంపొందించడంలో చాలా ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. ఇందులో కుంకుమపువ్వులో ఉండే ప్రత్యేక యాంటీఆక్సిడెంట్లు అల్జీమర్స్



వ్యాధి లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయి.

### బరువును తగ్గిస్తుంది:

ఒక చిటికెడు కుంకుమపువ్వు మీ ఆకలిని అరికట్టడంలో సహాయపడుతుంది, తద్వారా మీకు అతిగా తినే అలవాటు ఉంటే దానిని దూరం చేస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కుంకుమపువ్వు తీసుకోవడం మంచి ఆప్షన్ అని చెప్పవచ్చు. .

### చర్మ సౌందర్యం పెంచుతుంది:

కుంకుమపువ్వులోని యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు మొటిమలు, బ్లాక్ హెడ్స్ మచ్చలు వంటి చర్మ సంబంధిత సమస్యలను నయం చేయడంలో సహాయపడతాయి.

### కుంకుమపువ్వు ఎలా తీసుకోవాలి?

కుంకుమపువ్వును అనేక రకాలుగా ఉపయోగించవచ్చు. పాలలో కుంకుమపువ్వు కలిపి త్రాగడం ఒక మంచి పద్ధతి. కుంకుమపువ్వులో అనేక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్షణాలు ఉన్నాయి, కాబట్టి దీనిని అనేక సాంప్రదాయ ఔషధాలలో కూడా ఉపయోగిస్తారు. అయితే కుంకుమ పువ్వు అతిగా వాడితే అజీర్తి చేసే అవకాశం ఉంటుంది. అందుకే మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి కుంకుమపువ్వు ఎంత మోతాదులో తీసుకోవాలో తెలుసుకోవడానికి వైద్యుడిని సంప్రదించండి.



# వర్షాకాలంలో ఇమ్యూనిటీని పెంచే సూపర్ ఫుడ్స్ ఇవే..!

వర్షాకాలంలో బ్యాక్టీరియా, వైరస్‌లు, ఫంగస్, ఇన్ఫెక్షన్‌లు దాడితో అస్వస్థతకు లోనయ్యే అవకాశం ఉంటుంది. ఈ కాలంలో మెరుగైన ఆహారం తీసుకోవడం ద్వారా ఇమ్యూనిటీని పెంచుకుని వ్యాధుల బారినపడకుండా చూసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పులతో మన రోగనిరోధక శక్తి బలహీనపడే అవకాశం ఉండటంతో జలుబు, ఫ్లూ, కడుపుబ్బరం, డయేరియా వంటి అనారోగ్యాలు తలెత్తుతుంటాయి.

ఇక పోషకాలతో కూడిన కొన్ని సూపర్ ఫుడ్స్ ద్వారా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వర్షాకాలంలో ప్రధానంగా యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్స్ అధికంగా ఉండే అల్లం ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇందులో ఉ ఒడే జింజెరాల్ వంటి పదార్థాలు ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించి శరీరంలో ఆక్సిడేటివ్ స్ట్రెస్ నిరోధిస్తాయి యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండే కర్‌కుమిన్ అనే పదార్థం పసుపులో ఉండటంతో ఇది మన ఇమ్యూనిటీని బలోపేతం చేస్తుందని న్యూట్రిషనిస్టులు చెబుతున్నారు. ఇక యాంటి మైక్రోబల్, యాంటీవైరల్ పదార్థాలు కలిగిన వెల్లుల్లి

**అల్లం**
**వెల్లుల్లిజి**
**పసుపుజి**
**సిట్రస్ పండ్లు**
**పెరుగుజి**
**బాదం**
**పాలకూరజి**
**గ్రీన్ టీ**
**పపాయజి**
**మష్రూమ్స్‌జి**

కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. వర్షా కాలంలో తీసుకోవాల్సిన సూపర్ ఫుడ్స్ విషయానికి వస్తే..

# జింక్ లోపంతో ఇమ్యూనిటీ ఇబ్బందులు

శరీరంలో పలు కీలక విధులను నిర్వర్తించడంలో అత్యవసర పోషకం జింక్ అత్యంత అవసరం. జింక్ పలు మొక్కలు, జంతు సంబంధిత ఆహారాల్లో సహజంగా లభిస్తుంది. జింక్ సరైన రీతిలో శరీరానికి అందితే రోగనిరోధక వ్యవస్థ బలోపేతం కావడంతో పాటు గాయాలు సత్వరమే మానతాయి.

చర్మ ఆరోగ్యం మెరుగవడం, ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గించడంతో పాటు కణాల వృద్ధిలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది. పాల ఉత్పత్తులు, గుడ్లు, తృణధాన్యాలు, చేపలు, నట్స్, మాంసం, పప్పుధాన్యాలు, కొన్ని కూరగాయల్లో జింక్ సమృద్ధిగా లభిస్తుంది.

జింక్ రోజువారీ అవసరాలకు తగినంతగా తీసుకోకుంటే ఆరోగ్యంపై పెనుప్రభావం చూపుతుంది. జింక్ లోపంతో తలెత్తే లక్షణాలను, లోపాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల సూచనలు పాటిస్తూ జింక్‌తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి.

### రోజూ జింక్ ఎంత పరిమాణంలో తీసుకోవాలి..!

నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ప్రకారం పురుషులు రోజుకు 11ఎంజీ, మహిళలు 8ఎంజీ చొప్పున రోజుకు జింక్‌ను తీసుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు 11ఎంజీ, 12ఎంజీ తీసుకోవాలి.

### జింక్ లోపిస్తే తలెత్తే లక్షణాలు

జుట్టు ఊడిపోవడం
గాయాలు త్వరగా మానకపోవడం
లైంగికాసక్తి సన్నగిల్లడం
నిస్సత్తువజి
డయేరియాజి
కంటిచూపు సమస్యలు




# వర్షాకాలంలో పసుపు పాలు తాగితే లభించే బెనిఫిట్స్ ఇవే..

వర్షాకాలంలో ఎప్పుడు ఎటువంటి అనారోగ్యం వస్తుందో తెలియని పరిస్థితి. ఒకవైపు వర్షం కురుస్తుండటంతో మరోవైపు ఆఫీసుకు వెళ్లాలంటే బద్ధకించే పరిస్థితి ఉంటుంది. తప్పని సరి పరిస్థితులు బ్యాగు భుజానికి తగిలించుకుని బయలుదేరితే.. మధ్యలోకి రాగానే వచ్చే వర్షంలో తడిసి ఆఫీసుకు చేరుకుంటాం. ఇలా వర్షంలో తడవడం వల్ల జలుబు చేస్తుంది.. అటుపై జ్వరం వస్తుంది. జ్వరం వస్తే మెడికల్ లీవ్ పెట్టొచ్చు. కానీ ఎక్కువ రోజులు సిక్ అయ్యే పరిస్థితి రావద్దని వైద్య నిపుణులు చెబుతున్నారు.

రోజువారీగా వంటకాల్లో వాడే పసుపులో అద్భుతమైన ఔషధ గుణాలు ఉన్నాయని వైద్యులు చెబుతున్నారు. వర్షాకాలంలో తరుచుగా వైరల్ ఇన్ ఫెక్షన్లు, చర్మ వ్యాధులు, నేత్ర సమస్యలు వస్తుంటాయి. పసుపు పాలల్లో కలిపి తీసుకుంటే అందులో ఔషధ గుణాలు రెట్టింపవుతాయని పలు పరిశోధనల్లో తేలింది. పాలలోని పోషకాలు, పసుపులోని ఔషధగుణాలు కలగలిపి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంతోపాటు ఆరోగ్యాన్ని ఇస్తాయి. కనుక ప్రతి రోజూ ఒక గ్లాస్ పాలల్లో ఒక స్పూన్ పంచదార, చిటికెడు పసుపు కలుపుకుని తాగితే పలు బెనిఫిట్లు ఉంటాయి.

పసుపులో యాంటి సెప్టిక్, కర్కు మిన్ అనే పోషకాలు ఎక్కువ. పాలల్లో పసుపు కలిపి తీసుకోవడంతో ఊపిరితిత్తుల్లో కఫం కరిగిపోయి శ్వాస తీసుకోవడం తేలికవుతుంది. ముక్కు దిబ్బడతో తల పట్టేస్తే వేడివేడిగా పసుపు కలిపిన పాలు తాగితే రిలీఫ్ పొందొచ్చు. యాంటీ యాక్సిడెంట్లు, యాంటీ ఇన్ ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా గల పసుపు తల నొప్పి, ఇతర నొప్పుల నుంచి రిలీఫ్ లభిస్తుంది.



మహిళలు నెలసరి వేళ అధిక రక్త స్రావం సమస్యతో బాధ పడుతుంటారు. అటువంటి వారికి పసుపు కలిపిన పాలు మంచి ఔషధం. శరీరంలో విడుదలయ్యే హార్మోన్ల వల్ల పొత్తి కడుపులో నొప్పి, ఇతర ఒంటి నొప్పులతో బాధ పడుతుంటారు. ఈ సమస్యల నుంచి రిలీఫ్ కావాలంటే రోజూ క్రమం తప్పకుండా పసుపు కలిపిన పాలు తాగితే అతి తక్కువ టైంలోనే రుతుస్రావ బాధలు తగ్గుతాయి. నిద్రలేమితో బాధ పడుతున్న వారికీ పసుపు కలిపిన పాలు స్లీపింగ్ టానిక్. పాలల్లోని సెరటోనిన్, మెలటోనిన్ లు, పసుపులోని వైటల్ న్యూట్రియెంట్స్ కలిసి మానసిక ఒత్తిడి తగ్గించడంతో హాయిగా నిద్ర పోవచ్చు.



# పరగడుపునే వెల్లుల్లి కలిపిన నీటిని సేవిస్తే సరి..

### బోలెడు బెనిఫిట్లు.. !

వెల్లుల్లి.. ప్రతి ఇంట్లో ప్రతి వంటలోనూ వాడతారు. చాలా మంది వెల్లుల్లి తినడానికి ఇష్ట పడరు కొందరికైతే దాని వాసన కూడా పడదు.. కానీ మనిషి ఆరోగ్యానికి వెల్లుల్లి దివ్యమైన ఔషధంగా పని చేస్తుంది. ఇందులో యాంటీ యాక్సిడెంట్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ వంటి పలు హెల్త్ బెనిఫిట్లు ఉన్నాయి. మానవుడిలో రోగ నిరోధక శక్తిని పెంపొందించడంతోపాటు శరీరాన్ని ఆరోగ్యకరంగా ఉంచడంలో వెల్లుల్లిలోని యాంటీ యాక్సిడెంట్లు కీలకంగా వ్యవహరిస్తాయి. జీర్ణక్రియకు మేలు చేసే వెల్లుల్లి గ్యాస్ వంటి సమస్యలను దరి చేరనివ్వదు.. అధిక రక్తపోటుతో బాధ పడే వారికి ఎంతో మేలు చేస్తుంది.

వెల్లుల్లిలోని ఎక్కువ పరిమాణంలో అడ్రినలైన్ రిలీజ్ చేయడంతో నాడీ వ్యవస్థ ఎంతో ఉత్తేజితం కావడంతో శరీరంలో జీవ క్రియ మెరుగు పరుస్తుంది. శరీరంలో పేరుకుపోయే క్యాలరీలను కరిగించేస్తుంది. కనుక ప్రతి రోజూ ఉదయం లేవగానే పరగడుపుతోనే వెల్లుల్లి రెబ్బలు నూరుకుని గోరు వెచ్చని నీటిలో కలుపుకుని తాగితే ఎంతో ప్రయోజనంగా మారుతుంది. వెల్లుల్లిలో ఉ ఒడే అలిసిన్ కెమికల్.. ఇన్‌ఫెక్షన్లతో పోరాడటంలో తోడ్పాటునిస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు

# చేప కళ్లను తీసిపారేస్తున్నారా.. అయితే మీరు ఇది తెలుసుకోవాల్సిందే..!

చేపలు ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలో ఒమేగా 3 ఫ్యాటీ ఆసిడ్స్, ప్రొటీన్లు, విటమిన్లు ఇలా ఇంకా ఎన్నో పోషకాలు ఉంటాయి. అందుకే వైద్యులు చేపలను ఎక్కువగా తీసుకోవాలని చెబుతుంటారు. ఇది తెలిసి కూడా చాలామంది నాన్ వెజ్ ప్రియులు చేపల కంటే చికెన్, మటన్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కొందరు ముళ్ళు ఉంటాయని భయపడితే, ఇంకొందరు ఇళ్లంతా కవుసు వాసన వస్తుందని దూరం పెడుతారు. ఇగ కొందరు చేపలు తిన్నా దాని తల భాగాన్ని పడేస్తారు. వాస్తవానికి చేపల తలలో అధిక పోషక విలువలు ఉంటాయి.

కొంత మంది చేప తల తింటారు. కానీ, ఆ తలలో ఉండే కళ్లను ఛీ అంటూ వదిలేస్తారు. నిజానికి ఆ కళ్ళల్లో కూడా అద్భుతమైన పోషకాలు ఉంటాయి. చేప కళ్లను తింటే కంటిచూపు మెరుగుపడుతుంది. కళ్లకు మాత్రమే కాదు, గుండె ఆరోగ్యానికి కూడా చేప కళ్లు చాలా మంచిది. చేప కళ్లలోని పోషకాలు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. గుండెపోటు లాంటి సమస్యలను దూరం చేస్తాయి. అంతేగాక మెదడులో రక్త ప్రసరణను క్రమబద్ధీకరించడం ద్వారా పక్షవాతం లాంటి సమస్యలు రాకుండా తోడ్పడుతాయి.

ఆటిజం లాంటి మానసిక సమస్య నుంచి బయటపడేందుకు కూడా చేపల కళ్లు సహకరిస్తాయి. ఆటిజం ఉన్న వ్యక్తులు ఊరికెనే అలసిపోతారు. ప్రతి చిన్న విషయానికి ఆత్రుతను ప్రదర్శిస్తుంటారు. వీరిలో ఆసక్తి లోపం కూడా ఉంటుంది. అలాంటి వారు చేపల కళ్లు తింటే అందులో ఉన్న ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఉపశమనం కలిగిస్తాయి. అంతేకాదు మెదడు పనితీరు మెరుగై జ్ఞాపకశక్తి పెరుగుతుంది. భావోద్వేగాలను సమతౌల్యమవుతాయి. కడుపులో ఉండే దీర్ఘకాలిక యాసిడ్ మంట తగ్గుతుంది.



అదేవిధంగా చేపల కళ్లల్లో విటమిన్ డి పుష్కలంగా ఉంటుంది. ప్రశాంతమైన నిద్రకు విటమిన్ డి ఉపకరిస్తుంది. ఇక ట్యూనా, సాల్మన్ చేపలు ఆరోగ్యానికి చాలా మంచివి. పైగా వాటిలో విటమిన్ డి మోతాదు మరింత ఎక్కువగా ఉ ంటుంది. చేపలు క్యాన్సర్ ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తాయి. జీర్ణ క్రియను మెరుగుపరుస్తాయి. నోరు, స్వర పేటిక, పెద్ద పేగు, క్లోమం వంటి అవయవాలకు వచ్చే క్యాన్సర్‌ను చేప మాంసం తగ్గిస్తుందని అమెరికన్ జర్నల్ ఆఫ్ టెక్నికల్ న్యూట్రిషన్ అధ్యయనం తెలిపింది.

# జొన్నలు మధుమేహులకే కాదు, హృద్రోగులకూ మేలు చేస్తాయి.. ఎలాగంటే..!

ఆరోగ్యం బాగుండాలంటే చిరుధాన్యాలకు మించిన ప్రత్యామ్నాయం లేదు. మధుమేహం, బీపీ లాంటి దీర్ఘకాలిక రోగుల సంఖ్య ఏటికేడు పెరిగిపోతుండటంతో చిరుధాన్యాలకు డిమాండ్ ఏర్పడింది. ముఖ్యంగా కొర్రలు, అరికలు, జొన్నలు, రాగులు, సజ్జలు వంటి వాటిని జనం ఎక్కువగా వినియోగిస్తున్నారు. వీటిలో అన్నింటి కంటే ఎక్కువ ప్రయోజనకరమైనవి, మిగతావాటితో పోల్చితే తక్కువ ధరకు లభ్యమయ్యేవి జొన్నలు మాత్రమే. జొన్నలతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అవేంటో తెలుసుకుందాం..

జొన్నలతో లాభాలు..

1. జొన్నలతో చేసే ఏ పదార్థమైనా బలవర్ధకమైనదే. బియ్యం, గోధుమలతో పోల్చితే జొన్నల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. రోజూ జొన్నపిండితో చేసిన రొట్టెలు తినడంవల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. అదేవిధంగా జొన్న గటక, జొన్న జావ, జొన్న అన్నం ఇలా ఏ రకంగా తీసుకున్నా జొన్నలతో మేలే జరుగుతుంది.
2. జొన్నల్లో ఇనుము, ప్రొటీన్లు, పీచు పదార్థాల్లాంటి పోషకాలు ఎక్కువ. కాబట్టి గుండె జబ్బులు రాకుండా అడ్డుకునే గుణం జొన్నల్లో ఉంది. గుండె జబ్బులు ఉన్నవాళ్లకు కూడా సమస్య తీవ్రం కాకుండా చూడటంలో జొన్నలు తోడ్పడుతాయి.



3. ఆరోగ్యానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్స్ జొన్నల్లో పుష్కలంగా ఉంటాయి. శరీరంలో ఉండే చెడు కొవ్వును తగ్గించే శక్తి జొన్నలకు ఉంది.
4. ఎముకలను బలిష్టంగా ఉంచేందుకు కావాల్సిన ఫాస్పరస్ జొన్నల్లో లభిస్తుంది. నరాల బలహీనతను తగ్గించే గుణం కూడా జొన్నలకు ఉంది.
5. రోజూ జొన్నలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడంవల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. వయసు పెరిగేకొద్దీ వచ్చే మతిమరుపు, కంటిచూపు మందగించడం లాంటి సమస్యలు కూడా జొన్నలు ఎక్కువగా వాడటంవల్ల తగ్గుతాయి.
6. జొన్నల్లో పిండి పదార్థం ఎక్కువగా ఉండటంవల్ల జీర్ణశక్తి పెంపొందుతుంది. జొన్నలు ఆహారంగా తీసుకోవడంవల్ల జీర్ణశక్తికి కావాల్సిన హార్మోన్‌లు కూడా వృద్ధి చెందుతాయి.

